


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 107 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 23 ఆగస్టు 2025 | వెల : 4/-




### ఇది కదా నాయకత్వం అంటే..

## ఇది కదా ముందు చూపు అంటే..!!

- ఎరువుల కోసం రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది
- ఒక్క యూరియా బస్తా కోసం వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాల వద్ద బారులు తీరుతున్నారు
- నాడు సీఎం కేసీఆర్ సారథ్యంలో.. యూరియాను టైంకు తెప్పించడానికి ముందస్తుగా ఎన్నో ప్రణాళికలు చేసేవారు.

# ఆర్థిక ప్రణాళికల్లో తెలంగాణ టాప్

- అనూహ్య పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తుగా ప్రణాళికలకు ప్రాధాన్యం
- జీవిత బీమా అనేది పొదుపు, రక్షణ సాధనంగా ఉపయోగపడుతుందని రాష్ట్రంలో 100 శాతం అవగాహన
- వచ్చే 3 నెలల్లో జీవిత బీమా కొనాలని 38 శాతం మంది భావిస్తున్నారు
- 87% మంది పొదుపు ప్లాన్లను పరిగణనలోకి తీసుకుంటున్నారు
- ఇవి గ్యారంటీడ్ లంప్‌సమ్ లేదా నెలవారీ ఆదాయాన్ని అందించే ప్లాన్లు




హైదరాబాద్

దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళికలు వేసుకోవడంలో తెలంగాణ ప్రజలు ముందుంటున్నారని ఇన్సూరెన్స్ ఎవేర్‌నెస్ కమిటీ (ఐఏసీ-లైఫ్), ఐఎంఆర్‌బీ కాంటార్ నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైంది. దీని ప్రకారం రాష్ట్రంలో 94 శాతం మంది జీవితంలో తలెత్తే అనూహ్య పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తుగా ప్రణాళికలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. జీవిత బీమా అనేది పొదుపు, రక్షణ సాధనంగా ఉపయోగపడుతుందని రాష్ట్రంలో 100 శాతం అవగాహన ఉంది. వచ్చే 3 నెలల్లో జీవిత బీమా కొనాలని 38 శాతం మంది భావిస్తున్నారు. సబ్‌సే పెహ్లే లైఫ్ ఇన్సూరెన్స్ 2.0 ప్రచారానికి - మిగతా3లో



## ప్రభుత్వాన్ని జైలు నుంచి నడిపిస్తారా?

- క్రిమినల్ నేతల బిల్లుపై ప్రధాని మోదీ
- అవినీతికి వ్యతిరేకంగా ఎన్డీఏ ప్రభుత్వం చట్టాన్ని రూపొందించింది
- ఆ చట్ట పరిధిలోకి ప్రధానమంత్రి కూడా వస్తారు
- ఒకవేళ ఆ చట్టం ఆమోదం పొందితే, అప్పుడు జైలులో ఉన్న ప్రధాని అయినా, సీఎం అయినా.. 31వ రోజు తన పదవిని కోల్పోవాల్సి వస్తుంది



## జైలులో ఉండి ప్రభుత్వాన్ని నడిపే సీఎం దేశానికి అవసరమా?

- అప్పుడు కేజ్రీవాల్ రాజీనామా చేసి ఉంటే.. ఇప్పుడు ఈ బిల్లు వచ్చేది కాదు
- కేజ్రీవాల్ లిక్కర్ పాలసీ కుంభకోణంలో జైలుకు వెళ్లి అక్కడ నుంచి ప్రభుత్వాన్ని నడిపారు.
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా

## నేను పుట్టుకతోనే కాంగ్రెస్ వాడిని..



- జీవితాంతం ఆ పార్టీలోనే కొనసాగుతా
- తాను బీజేపీ లేదా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) తో చేతులు కలిపే ప్రసక్తే లేదు
- ప్రస్తుతం పార్టీని నడిపిస్తున్న తాను, ఒక మూలస్తంభంలా అండగా నిలుస్తా
- బీజేపీలో చేరతాడన్న ప్రచారానికి బ్రేక్ వేసిన డీకే

## పార్లమెంట్ వద్ద భద్రతా ఉల్లంఘన..



- గోడ దూకి లోపలికి వెళ్లిన చొరబాటుదారుడు
- పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిసిన మరుసటిరోజే ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం
- జులై 21న ఈ సమావేశాలు ప్రారంభమయ్యాయి

## పదేళ్లలో భాజపా పాలిత రాష్ట్రాల్లో 20 తొక్కిసలాటలు

- కర్ణాటక సీఎం సిద్ధరామయ్య
- భాజపా నేతలు వాటిపై ఎందుకు స్పందించట్లేదని
- 2008 హిమాచల్ ప్రదేశ్‌లోని నైనాదేవి ఆలయంలో తొక్కిసలాట.. అదే ఏడాది జరిగిన జోధ్‌పూర్ తొక్కిసలాట
- కుంభమేళాలో తొక్కిసలాట జరిగి 39 మంది ప్రాణాలు కోల్పోతే ఆ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మృతుల వివరాలు కూడా వెల్లడించలేదు



# 1000 కోట్లకు పైగా బిల్లులు పెండింగ్

### 31 అర్ధరాత్రి నుంచి రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ సేవలు బంద్

- రాష్ట్రంలోని దవాఖానల్లో ఈ నెలాఖరు నుంచి ఆరోగ్య శ్రీ సేవలు నిలిచిపోనున్నాయి
- గత ఏడాది కాలంగా బిల్లులు చెల్లించపోవడంతో రూ.1000 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయాయి.
- రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం కింద 471 ప్రైవేటు హాస్పిటళ్లు ఉన్నాయి
- వీటన్నిటికీ కలిపి ప్రభుత్వం సుమారు రూ.1000 కోట్లకు పైగా బకాయిలు చెల్లించాలి
- పది రోజుల్లో బకాయిలు చెల్లించడంతో పాటు వైద్య సేవలకు నిర్ణయించిన ధరలను ప్రభుత్వం పునఃసమీక్షించాలి
- తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ (తన్హా) వెల్లడి

హైదరాబాద్

రాష్ట్రంలోని దవాఖానల్లో ఈ నెలాఖరు నుంచి ఆరోగ్య శ్రీ సేవలు నిలిచిపోనున్నాయి. గత ఏడాది కాలంగా బిల్లులు చెల్లించపోవడంతో రూ.1000 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయాయి. పది రోజుల్లో బకాయిలు చెల్లించడంతో పాటు వైద్య సేవలకు నిర్ణయించిన ధరలను ప్రభుత్వం పునఃసమీక్షించకపోతే ఈ నెల 31 అర్ధరాత్రి నుంచి ఆరోగ్య శ్రీ సేవలను నిలిపివేయాలని నిర్ణయించినట్లు తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ (తన్హా) వెల్లడించింది. ప్రభుత్వం గత జనవరిలో ఇచ్చిన హామీల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఇప్పటికే - మిగతా3లో




## చోద్యం చూస్తున్నారా?

- 'బీహార్ ఓట్ల తొలగింపు'లో రాజకీయ పార్టీలపై సుప్రీం కోర్టు ఆగ్రహం
- ప్రజల హక్కులను కాపాడే బాధ్యత రాజకీయ పార్టీలదే
- కానీ ప్రతిస్పందించడంలో వాళ్లు విఫలమయ్యారు
- బూత్ స్థాయి ఏజెంట్లు నియమించిన తర్వాత కూడా రాజకీయ పార్టీలు ప్రజలకు సహాయం చేయడంలో విఫలమయ్యాయి.

### క్రీడా కార్యక్రమాల్లో అన్ని వర్గాలను

## భాగస్వామ్యం చేయాలి

- జాతీయ క్రీడ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి
- సమాజానికి చేరువయ్యే విధంగా వివిధ కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలి
- క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



హైదరాబాద్

శనివారం నుండి తొమ్మిది రోజులపాటు జాతీయ క్రీడా ఉత్సవాలలో క్రీడాకారులు క్రీడాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి క్రీడా శాఖ అధికారులను ఆదేశించారు. ఈరోజు రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి తో కలిసిక్రీడా శాఖ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో ఏ రాష్ట్రం నిర్వహించినంత ఉత్సాహభ రితంగా జాతీయ క్రీడ వేడుకలను 9 రోజులపాటు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని దానికి అనుగుణంగా అందరూ ఈ కార్యక్రమాల్లో భాగస్వాములయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆయన - మిగతా3లో

# ప్రభుత్వాన్ని జైలు నుంచి నడిపిస్తారా?

**గయా:** రాజ్యాంగంలో 130వ అధికరణకు సవరణ బిల్లుపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. నేరారోపణలు ఎదుర్కొన్న నేతలు ఎంజాయ్ చేస్తూ జైలు నుంచి ఆర్డర్లు పాస్ చేసే రోజులు పోయాయి. ఇకపై ఎంతటి నేతైనా 30 రోజులు జైలు శిక్షను అనుభవిస్తే సదరు నేత పదవి కోల్పోనున్నారని స్పష్టం చేశారు. త్వరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా కేంద్రం పావులు కదుపుతోంది. ఇందులో భాగంగా బీహార్‌లోని గయలో శుక్రవారం ప్రధాని మోదీ రూ.13వేల కోట్ల విలువైన ప్రాజెక్ట్‌లకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. జైలు నుంచి ఎందుకు ప్రభుత్వాన్ని నడపాలి అని ఆయన ప్రశ్నించారు. జైలు పాలైన పీఎం, సీఎం, మంత్రులెవరైనా.. తమ పదువులు కోల్పోయే రీతిలో ఇటీవల పార్లమెంట్‌లో ప్రభుత్వం బిల్లును ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఆ రాజ్యాంగ సవరణ బిల్లును ఉద్దేశిస్తూ మోదీ వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ ప్రభుత్వ ఉద్యోగిని 50 గంటల పాటు జైలులో వేస్తే, అప్పుడు ఆ వ్యక్తి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నాడని, అతను డ్రైవర్ అయినా, క్లర్క్ అయినా, ప్యూన్ అయినా .. జాబ్ పోతోందన్నారు. కానీ సీఎం, మంత్రులు.. జైలులోనే ఉంటూ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని ఆయన అన్నారు. గతంలో కొందరు జైలు నుంచే ఫైళ్లపై సంతకాలు చేసేవారని, జైలు



నుంచే ప్రభుత్వ ఆదేశాలు ఇచ్చేవారన్నారు. ఒకవేళ ప్రజానేతకు అటువంటి వ్యక్తిత్వం ఉంటే, అప్పుడు మనం అవినీతిని ఎలా ఎదుర్కుంటామని ప్రధాని ప్రశ్నించారు. అవినీతికి వ్యతిరేకంగా ఎన్డీఏ ప్రభుత్వం చట్టాన్ని తయారు చేసిందన్నారు. ఆ చట్ట పరిధిలోకి ప్రధానమంత్రి కూడా వస్తారని మోదీ అన్నారు. ఒకవేళ ఆ చట్టం ఆమోదం పొందితే, అప్పుడు జైలులో ఉన్న ప్రధాని అయినా, సీఎం అయినా.. 31వ రోజు తన పదవిని కోల్పోవాల్సి వస్తుందన్నారు.

ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం కింద కట్టిన ఇండ్లకు ఇవాళ గృహ ప్రవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గయాలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. గ్రామీణ పథకం కింద 12 వేల మంది లబ్ధిదారులు, అర్బన్ పథకం కింద 4వేల మంది లబ్ధిదారులు ఉన్నారు. వారిని ఉద్దేశించి మోదీ మాట్లాడుతూ.. బీహార్‌ను కీర్తించారు. చాణక్యుడు, చంద్రగుప్తుడు.. ఏలిన ప్రదేశం ఇది అన్నారు. అన్ని సమయాల్లోనూ దేశానికి వెన్నుముకగా బీహార్ నిలిచిందన్నారు. ఇక్కడ తీసుకున్న దీక్షలు ఈ దేశాన్ని బలోపేతం చేశాయన్నారు. వృధా కాలేదన్నారు. పెహల్గామ్ ఉగ్రదాడి జరిగిన సమయంలో ఉగ్రవాదులను అణిచివేస్తామని ఇక్కడ నుంచే పేర్కొన్నట్లు చెప్పారు. ఆ శపధం తీరిందని, ప్రపంచం కూడా ప్రత్యక్షంగా చూసిందన్నారు.

ఆర్జేడీ పాలన సమయంలో గయాజీ లాంటి పట్టణాలు చీకట్లోకి వెళ్లినట్లు మోదీ ఆరోపించారు. ఎన్నో తరాల ఇక్కడ నుంచి వలస వెళ్లినట్లు చెప్పారు. బీహారీ ప్రజలను ఆర్జేడీ కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తోందన్నారు. రాష్ట్ర ప్రజల జీవితాలు, బాధలు, గౌరవమర్యాదల గురించి విపక్షాలు ఆలోచించడం లేదన్నారు. బీహారీ యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ఎన్డీఏ సర్కారు తీవ్రంగా ప్రయత్నిస్తోందని, స్థానిక యువత ఇక్కడే తమ పేరెంట్స్‌తో ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

# నేను పుట్టుకతోనే కాంగ్రెస్ వాడిని..

కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ గురువారం అసెంబ్లీలో 'నమస్తే సద వత్సలే మాతృభూమి' అంటూ ఆరెస్సెస్ గీతాన్ని ఆలపించాడు. దాంతో ఆయన బీజేపీలో చేరతారనే ప్రచారం జోరందుకుంది. ఈ క్రమంలో డీకే ఆ ప్రచారానికి తెరదించారు. తాను పుట్టుకతోనే కాంగ్రెస్ వాడినని, జీవితాంతం ఆ పార్టీలోనే కొనసాగుతానని స్పష్టంచేశారు. డీకే శివకుమార్ శుక్రవారం విధానసౌధలో మీడియాతో మాట్లాడుతూ.. తాను బీజేపీ లేదా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) తో చేతులు కలిపే ప్రసక్తే లేదని అన్నారు. తాను నికార్సయిన కాంగ్రెస్ వాడినని వ్యాఖ్యానించారు. తన జీవితం, తన రక్తం అన్నీ కాంగ్రెస్ పార్టీకే అంకితమని చెప్పారు. ప్రస్తుతం పార్టీని నడిపిస్తున్న తాను, ఒక మూలస్తంభంలా అండగా నిలుస్తానని అన్నారు.

ఆరెస్సెస్ గీతం పాడటం గురించి ప్రశ్నించగా.. తాను జనతాదళ్, బీజేపీ గురించి ఎలా అధ్యయనం చేశానో, అలాగే ఆర్ఎస్ఎస్ గురించి కూడా తెలుసుకున్నానని డీకే శివకుమార్



చెప్పారు. ప్రతి రాజకీయ పార్టీపై తనకు అవగాహన ఉందన్నారు. క్షేత్రస్థాయిలో తాలూకా, జిల్లా కేంద్రాల్లో విద్యాసంస్థలను ఏర్పాటు చేస్తూ ఆర్ఎస్ఎస్ తనను ఎలా బలోపేతం చేసుకుంటుందో తనకు తెలుసని చెప్పారు. రాజకీయంగా తమ మధ్య భేదాభిప్రాయాలు ఉండవచ్చునని, కానీ ఒక నాయకుడిగా తన ప్రత్యర్థుల్లో ఎవరు తనకు మిత్రులో, ఎవరు తనకు శత్రువులో తెలుసుకోకుండా ఉండలేను కదా?' అన్నారు. అందుకే తాను ఆర్ఎస్ఎస్ చరిత్రను కూడా చదివానని, కొన్నిసార్లు మన ప్రత్యర్థుల్లో కూడా కొన్ని మంచి లక్షణాలు ఉంటాయని, వాటిని మనం గమనించాలని, తాను అదే చేశానని డీకే శివకుమార్ అన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నేతల ధర్మస్థల యాత్రపై స్పందిస్తూ.. బీజేపీ ఒక బలహీనపడిన శక్తని, వారు చేస్తున్నదంతా కేవలం రాజకీయమేనని విమర్శించారు. అయితే బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్‌పై ఆరోపణలు చేసిన కార్యకర్త మహేశ్ శెట్టి తిమరోడి అరెస్టును ఆయన సమర్థించారు. రాజకీయాల్లో ఆధారాలు లేకుండా నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదని డీకే అన్నారు. ప్రత్యర్థులైనా సరే వారి ఆత్మగౌరవానికి భంగం కలగకూడదని చెప్పారు. ఈ రోజు వారిపై మాట్లాడిన వారు, రేపు మనపై కూడా మాట్లాడవచ్చునని, కాబట్టి అలాంటి వాటిని సమర్థించకూడదని అన్నారు.

# పదేళ్లలో భాజపా పాలిత రాష్ట్రాల్లో 20 తొక్కిసలాటలు

**ఇంటర్నెట్‌డెస్క్:** ఆర్సీబీ విజయోత్సవాల వేళ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన తీవ్ర విమర్శలకు దారితీసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడంపై శుక్రవారం జరిగిన అసెంబ్లీలో సీఎం సిద్ధరామయ్య స్పందించారు. ప్రతిపక్షాల విమర్శలను తోసిపుచ్చుతూ భాజపా పాలిత రాష్ట్రాల్లోనూ అటువంటి ఘటనలు జరిగాయని పేర్కొన్నారు. పదేళ్లలో.. భాజపా పాలిత రాష్ట్రాల్లో 20 తొక్కిసలాట ఘటనలు జరిగాయని.. భాజపా నేతలు వాటిపై ఎందుకు స్పందించట్లేదని ప్రశ్నించారు. 2008 హిమాచల్ ప్రదేశ్‌లోని నైనాదేవి ఆలయంలో తొక్కిసలాట, అదే ఏడాది జరిగిన జోధ్‌పుర్ తొక్కిసలాట, 2021లో హరిద్వార్, 2013 రతన్‌గఢ్, 2023లో మధ్యప్రదేశ్, 2024 హాథ్రస్ వంటి ఘటనల్లో జరిగిన తొక్కిసలాటల్లో వందలాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయినప్పుడు భాజపా నేతలు ఏం చేశారని సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ ఏడాది జనవరిలో



ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహించిన కుంభమేళాలో తొక్కిసలాట జరిగి 39 మంది ప్రాణాలు కోల్పోతే ఆ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మృతుల వివరాలు కూడా వెల్లడించలేదన్నారు. ఐపీఎల్ మ్యాచ్‌లో ఆర్సీబీ విజయం సాధించడాన్ని గర్వంగా భావించి పెద్దమొత్తంలో అభిమానులు రావడంతో చిన్నస్వామి స్టేడియంలో దుర్ఘటన జరిగిందన్నారు. ఒక్కోసారి ప్రజల అంచనాలకు తలవంచాల్సి వస్తుంది కాబట్టి తాము కూడా విజయోత్సవంలో పాల్గొన్నామన్నారు. జూన్‌లో చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతి చెందగా.. 50 మందికి పైగా గాయపడిన ఘటన విషాదం రేపిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం జ్యుడీషియల్ కమిషన్‌ను ఏర్పాటుచేసింది. ఈ కమిషన్ పలువురు ప్రత్యక్ష సాక్షులు, క్రికెట్ సంఘం అధికారులు, పోలీస్ అధికారుల వాంగ్మూలాలు రికార్డు చేసింది. అయితే ఆర్సీబీ విజయోత్సవ ఈవెంట్‌లో భాగంగా తీవ్ర భద్రతా వైఫల్యం కనిపించిందని గుర్తించింది. స్టేడియం లోపల కేవలం 79 మంది పోలీసులను మాత్రమే మోహరించారని, ఘటనా స్థలం వద్ద అంబులెన్స్‌లు లేవని చెప్పింది. ఇందులో పోలీసు యంత్రాంగం వైఫల్యం స్పష్టంగా ఉందని నివేదికలో కమిషన్ వెల్లడించింది. ఇప్పటికే ఆర్సీబీ, కర్ణాటక క్రికెట్ బోర్డు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థపై పలు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. కర్ణాటక హైకోర్టు కూడా ఈ కేసును విచారిస్తోంది.

# చోద్యం చూస్తున్నారా?

బీహార్ ఓటర్ల తొలగింపు వ్యవహారంలో రాజకీయ పార్టీలపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాజకీయ పార్టీలు.. ముఖ్యంగా ప్రతిపక్షాలు ఈ అంశంపై ప్రజల తరపున స్పందించడంలో ఘోరంగా విఫలమయ్యాయని కోర్టు అభిప్రాయపడింది. బీహార్‌లో 65 లక్షల మంది ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగించబడిన అంశంపై శుక్రవారం సుప్రీం కోర్టు విచారణ జరిపింది. తాజాగా కేంద్ర ఎన్నికల సంఘం ఈ అంశంపై కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. అందులో.. ఎన్నికల సంఘం బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను చేపట్టింది. ఇందులో 65 లక్షల మంది ఓటర్ల పేర్లు ముసాయిదా జాబితా నుంచి తొలగించబడ్డాయి. ఈ అంశంపై ప్రజల్లో తీవ్ర విమర్శలు ఉన్నప్పటికీ, ఏ ప్రధాన రాజకీయ పార్టీ కూడా అభ్యంతరాలుగానీ, ఫిర్యాదు గానీ చేయలేదు అని ఈసీ పేర్కొంది.

ఈ క్రమంలో పార్టీల నిష్క్రియతపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. "మీరు ఏమి చేస్తున్నారు?.. చోద్యం చూస్తున్నారా? అంటూ రాజకీయ పార్టీలను, ప్రత్యేకించి విపక్షాలను ప్రశ్నించింది. ప్రజల హక్కులను కాపాడే బాధ్యత రాజకీయ పార్టీలదేనని.. కానీ ప్రతిస్పందించడంలో వాళ్లు విఫలమయ్యారు వ్యాఖ్యానించింది. బూత్ స్థాయి ఏజెంట్లు నియమించిన తర్వాత కూడా రాజకీయ పార్టీలు ప్రజలకు సహాయం చేయడంలో విఫలమయ్యాయి. అసలు రాజకీయ నాయకులు ప్రజలకు ఎందుకు దూరంగా ఉన్నారు? అని నిలదీసింది. ఈ కేసులో 12 ప్రధాన రాజకీయ పార్టీలను ఇంప్లీడ్(పక్షాలుగా చేరుస్తూ) చేస్తూ.. పార్టీలు తమ కార్యకర్తలకు ఓటర్ల ఫిర్యాదులు నమోదు చేయడంలో సహాయం చేయాలని.. %జుజ×%






సూచించిన 11 పత్రాలు లేదంటే ఆధార్ కార్డు ఆధారంగా ఫిర్యాదు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

బీహార్‌లో 65 లక్షల ఓటర్ల తొలగింపుపై ఈసీ అఫిడవిట్‌లో పేర్కొన్న విషయాలు.. ఆగస్టు 1న విడుదలైన ముసాయిదా ఓటర్ల జాబితాలో చేర్చబడని 65 లక్షల మంది ఓటర్ల వివరాలు రాష్ట్రంలోని 38 జిల్లాల ఎన్నికల అధికారుల వెబ్‌సైట్లలో ప్రచురించాం మరణాలు, ఇతర ప్రాంతాలకు వలస, డూప్లికేట్ నమోదు కారణాలతో తొలగింపు ప్రక్రియ కొనసాగింది భౌతిక ప్రతులను పంచాయతీ భవనాలు, బ్లాక్ డెవలప్‌మెంట్ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించబడ్డాయి. ప్రచారం కోసం పత్రికలు, రేడియో, టీవీ, సోషల్ మీడియా ద్వారా ప్రకటనలు విడుదల చేశాం. ఈ చర్యలు ఆగస్టు 14న సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు చేపట్టబడ్డాయి

### బిహార్‌లో ఓటర్ల జాబితా సమగ్ర సవరణపై సుప్రీంకోర్టు విచారణ

బీహార్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో 65 లక్షల మంది ఓటర్ల పేర్లు ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించబడ్డాయి. ఎందుకు తొలగించారో.. ప్రజలకు తెలుసుకునే హక్కు ఉంది. ఓటర్ల విశ్వాసాన్ని పొందాలంటే పూర్తి పారదర్శకత అవసరం. తొలగించిన ఓటర్ల బూత్‌వారీగా జాబితా.. తొలగింపు కారణాలతో సహా.. జిల్లా స్థాయిలో పంచాయతీ కార్యాలయాల్లో అలాగే అధికారిక వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంచాలని ఆదేశించింది. అదే సమయంలో.. ఆధార్ కార్డును గుర్తింపు పత్రంగా ఉపయోగించవచ్చు అని కోర్టు గత ఆదేశాల్లో స్పష్టం చేసింది.

## మాటూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం పనుల జాతర



**ఆందోల్,ఆగస్టు22(సూర్యరేఖ)** మాటూర్ గ్రామ మండల్ రాయికోడ్ జిల్లా సంగారెడ్డి ఇంకుడు గుంతలు తీయించారు.ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంత నిర్మించుకోవటం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోకుండా ఉంటాయని ప్రతి ఒక్కరు కూడా ప్రభుత్వం ఇచ్చే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపిఓ రమేష్,గ్రామ పంచాయతీ సెక్రెటరీ జావిద్ పాషా,మాటూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ మక్సూద్ సీనియర్ మేటి బి.తిప్పరాజు,నాగయ్య,శివకుమార్,కే నిర్మలమ్మ రోజమ్మ రత్నమ్మ లాజర్,లాలయ్య,గౌతం కుమార్ వీరేందర్ ప్రశాంత్ రామప్ప,గ్రామ సభ్యులు,గ్రామ యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల రైల్వే పాసుల పునరుద్ధరణకు కేంద్రం చర్యలు

**ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి**

**న్యూఢిల్లీ :** కోవిడ్ సమయంలో నిలిపివేసిన జర్నలిస్ట్ పాసుల పునరుద్ధరణకు కేంద్రం చర్యలు తీసుకుంటుందని రైల్వేలు, సమాచార, ప్రసారం, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా జర్నలిస్టులకు రైల్వే పాసుల సౌకర్యం పునరుద్ధరించాలనే అంశంపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు రైల్వేలు, సమాచార, ప్రసారం, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు.భారతీయ రైల్వేలు సమాజంలోని అన్ని వర్గాలకు సరసమైన సేవలను అందించడానికి కృషి చేస్తుందని, 2023-24 సంవత్సరంలో ప్రయాణికుల టిక్కెట్లపై రూ. 60,466 కోట్ల రాయితీ అందించామని, రైల్వేలో ప్రయాణించే ప్రతి ఒక్కరికీ సగటున 45 శాతం రాయితీకి సమానం అని, రూ.100 ఖర్చవుతున్న సేవను కేవలం రూ.55కే ప్రయాణికులకు అందిస్తున్నట్లు కేంద్రమంత్రి తెలిపారు. ఈ రాయితీతో పాటు, 4 వర్గాల దివ్యాంగులకు, 11 వర్గాల రోగులకు, 8 వర్గాల విద్యార్థులకు ప్రత్యేక రాయితీలు కొనసాగుతున్నాయని, జర్నలిస్టుల రైల్వే పాస్ సౌకర్యం నిలిపివేతపై పలు సంఘాలు, వ్యక్తుల నుంచి ప్రతిపాదనలు, విజ్ఞప్తులు రైల్వేలకు చేరుతున్నాయని, ఫిర్యాదులు, సూచనలను పరిశీలించి సాధ్యమైన చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి బదులిచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ కోవిడ్-19 మహమ్మారి సమయంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులకు రైల్వే పాస్ సౌకర్యం పునరుద్ధరించాలన్న డిమాండ్ న్యాయసమ్మతమైందని, జర్నలిస్టులు ప్రజలకు సమయానుకూలంగా, పారదర్శకంగా సమాచారం చేరవేయడంలో విశేష పాత్ర పోషిస్తున్నారని, ఈ అంశంపై తాను లోక్‌సభలో ప్రశ్నించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు.

## "జైలులో ఉండి ప్రభుత్వాన్ని నడిపే సీఎం దేశానికి అవసరమా?



**తిరువనంతపురం:** తప్పు చేస్తే నేతలను పదవుల నుంచి తొలగించే బిల్లును కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. కేరళలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో అమిత్‌షా దీనిపై మాట్లాడారు. భారత్ స్వాతంత్ర్యం పొందిన ఈ 75 ఏళ్లలో ఇలాంటి బిల్లు ఎప్పుడూ రాలేదన్నారు. ఈ చట్టం ఎంత అవసరమో తెలుపుతూ.. దిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ ప్రస్తావన తీసుకొచ్చారు. కేజ్రీవాల్ సీఎంగా జైలులో ఉంటూనే ప్రభుత్వాన్ని నడిపారని చెప్పారు. "జైలులో ఉండి ప్రభుత్వాన్ని నడిపే సీఎం దేశానికి అవసరమా? నైతికత ఎక్కడుంది? కేజ్రీవాల్ లిక్కర్ పాలసీ కుంభకోణంలో జైలుకు వెళ్లి అక్కడ నుంచి ప్రభుత్వాన్ని నడిపారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఉందా.. లేదా? గతంలో దిల్లీని భాజపా ప్రభుత్వం పాలించింది. కానీ, ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ రాలేదు. కేజ్రీవాల్ అరెస్టైన వెంటనే సీఎం పదవికి రాజీనామా చేసి ఉంటే.. ఇప్పుడు ఈ బిల్లు ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉండేది కాదు. ఇలాంటి నిబంధనను రాజ్యాంగం రూపొందించినప్పుడే ఎందుకు పెట్టలేదని ప్రశ్నిస్తున్నారు. భవిష్యత్తులో జైలుకు వెళ్లే వ్యక్తులు ప్రజాప్రతినిధులవుతారని ఆ సమయంలో ఊహించి ఉండకపోవచ్చు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వమైనా, ప్రతిపక్షాలైనా నైతిక బాధ్యత తీసుకోవాలి"అని అమిత్ షా అన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపారు. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

## పార్లమెంట్ వద్ద భద్రతా ఉల్లంఘన..

**దిల్లీ:** దేశ రాజధాని దిల్లీలో పార్లమెంట్ భవనం వద్ద భద్రతాపరమైన ఉల్లంఘన చోటుచేసుకుంది అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే ఆ ప్రాంతంలో ఒక చొరబాటుదారుడు చెట్టు ఎక్కి, గోడ దూకి పార్లమెంట్ ప్రాంగణంలోకి ప్రవేశించాడు. శుక్రవారం ఉదయం 6.30 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రైలు భవన్ వైపు నుంచి గోడ దూకి కొత్త పార్లమెంట్ భవనానికి చెందిన గరుడ గేట్ వద్దకు చేరుకున్నాడని అధికారులు తెలిపారు. ఆ చొరబాటుదారుడిని భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం అతడిని విచారిస్తున్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిసిన మరుసటిరోజే ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం.

# ప్రజా సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం








**రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి**

**మంచిర్యాల,ఆగస్టు22(సూర్యరేఖ)** రాష్ట్రంలోని ప్రజల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కొనసాగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్తో కలిసి జిల్లాలోని కోటపల్లి మండలం దేవులవాడ గ్రామంలో సిసి రోడ్డు,సెంట్రల్ లైటింగ్ సిస్టం,భారీ వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలు పరిశీలించి కొల్లూరు గ్రామంలో పనుల జాతరలో భాగంగా అంగన్వాడీ కేంద్రానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ..ప్రజా సంక్షేమం దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు.కాళేశ్వరం ప్రాజెక్టుకు కరకట్టలు నుంచి వరదలను నియంత్రించి,బ్యాక్ వాటర్ రాకుండా చర్యలు తీసుకుంటామని,ఇప్పటికే దెబ్బతిన్న పంట పొలాలను గుర్తించి సర్వే చేయాలని,ఒక ఎంక్వయిరీ కమిషన్ ఏర్పాటు చేసి విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామపంచాయతీల పరిధిలో రూ.20 లక్షల వ్యయంతో పంచాయితీ కార్యాలయాలు రూ.12 లక్షల వ్యయంతో అంగన్వాడీ కేంద్రాలు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.చెన్నూర్ మండలం సుందరశాల గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రెండు కోట్ల రూపాయలు మంజూరు చేసి డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు నిష్ణాతులైన ఉపాధ్యాయుల నియామకం జరిగిందని తెలిపారు.అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు,విద్యుత్,మూత్రశాలలు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నూతన మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు.విద్యార్థులకు ఆర్ఓ ప్లాంట్ల ద్వారా శుద్ధమైన త్రాగునీటిని అందిస్తున్నామని తెలిపారు.కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలలో సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని,జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరుతున్నారని ఉపాధ్యాయులు పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని తెలిపారు. లంబడిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు రూ.8 లక్షల 50 వేలతో నిర్మించిన ప్రహరీ గోడను ప్రారంభించడం జరిగిందని,రూ.20 లక్షల నిధులతో పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో సోలార్ హైమాస్ లైట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని,ప్రతి ఇంటికి త్రాగు నీటిని అందించేందుకు మిషన్ భగీరథ పథకం ద్వారా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. పేద ప్రజల అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం కార్యచరణ ప్రకారం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.చెన్నూరు నియోజకవర్గంలో పనుల జాతరలో భాగంగా రూ.50 కోట్లతో అన్ని గ్రామాలను కలుపుతూ సిసి రోడ్లు,మురుగు నీటి వ్యవస్థ ఏర్పాటు,గ్రామ పంచాయతీ కార్యాలయాలు ఉపాధి హామీ పథకం క్రింద అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి నిర్మాణ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ఈ క్రమంలో భాగంగా జిల్లాలో 25 శాతం పనులు పూర్తి అయ్యాయని,లబ్ధిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించుకోవాలని,నిబంధనల ప్రకారం ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లుల మంజూరు వేగంగా జరుగుతుందని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లు రాని అర్హత కలిగిన లబ్ధిదారులు ఆందోళన పడవలసిన అవసరం లేదని,అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.గృహ జ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని,మహిళలకు ఉచితబస్సు ప్రయాణం అందించడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా నిరుపేదలకు అందించే వైద్య సేవలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడం పెంచడం జరిగిందని తెలిపారు.రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం అందించడం జరిగిందని ప్రజలంతా సంతోషంగా ఉన్నారని తెలిపారు. దాదాపు 10 సంవత్సరాల పాటు రేషన్ కార్డు లేకుండా ఎంతో మంది నిరుపేదలు ఇబ్బందులు పడ్డారని,ప్రభుత్వం జిల్లాలో అర్హులైన అందరికీ రేషన్ కార్డులు జారీ చేసి వారి సంక్షేమం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా రైతు భరోసా ద్వారా వానాకాలం పంట పెట్టుబడి సహాయాన్ని ముందుగానే రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం జైపూర్ మండల కేంద్రంలో రూ.3 లక్షల రూపాయల నిధులతో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ పనులకు శంకుస్థాపన చేసి,వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అవరణలో మొక్కలు నాటారు. భీమారం మండల కేంద్రంలో అంగన్వాడీ భవన నిర్మాణానికి రూ.12 లక్షలతో శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పాలన చేతకాని రేవంత్‌రెడ్డి..

**చేయాల్సింది అరెస్టులు కాదు..సమస్యల పరిష్కారం**
**కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ బాటలోనే..**
**అరెస్టులతో వైఫల్యాలు కప్పిపుచ్చుకోవాలని కాంగ్రెస్ యత్నం..**
**నిరంకుశ విధానాలు మానకపోతే ప్రజా క్షేత్రంలో మట్టి కరిపించడం ఖాయం..**
**తోకల శ్రీనివాస్ రెడ్డి హౌస్ అరెస్ట్..**
**రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి,మైలార్ దేవ్ వల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్,ఆగస్టు22** రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి,మైలార్ దేవ్ వల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు గ్రేటర్ హైదరాబాద్ ప్రజా సమస్యలపై సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర నాయకులు,మద్దతుదారులు“సేవ్ హైదరాబాద్”బ్యానర్‌తో తెలంగాణ సచివాలయాన్ని ముట్టడించడానికి ప్రయత్నించడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది.తోకల శ్రీనివాస్ రెడ్డిని ముందస్తుగా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వంపై విరుచుకపడ్డారు.అరెస్ట్ చేసిన నాయకులు,కార్యకర్తలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.చేయాల్సింది అరెస్టులు కాదు..సమస్యలు పరిష్కారం అని ప్రభుత్వాన్ని కోరారు.నిరంకుశ విధానాలు మానకపోతే ప్రజా క్షేత్రంలో మట్టి కరిపించడం ఖాయమని హెచ్చరించారు.పాలన చేతకాని దద్దమ్మ రేవంత్‌రెడ్డి.. మాటలు తప్ప చేతల్లో చూపడం లేదని తోకల శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు.ఇది ప్రజా సమస్యలపై ప్రశ్నించకుండా అణగదొక్కే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తుందని మండిపడ్డారు.జీహెచ్ఎంసీ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా కుప్పకూలింది.రోడ్లు గోతులమయం,ట్రాఫిక్ నియంత్రణ శూన్యం,చెత్త వాసనతో కాలనీలు జీవనానికి నరకం అయ్యాయని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విరక్తి వచ్చిందని,ఎన్నికలు ఎప్పుడు జరిగినా డిపాజిట్లు గల్లంతవడం ఖాయమన్నారు.తాగునీటి లోటు,విద్యుత్ సమస్యలు,ఇవి రోజువారీ ప్రజల కష్టాలు.ఇటీవల రామంతపూర్,పాతబస్తీ ప్రాంతాల్లో జరిగిన ఘటనల్లో ప్రాణాలు పోయిన నిరపరాధులు ఇవన్నీ ప్రభుత్వ నిర్లక్ష్యం ఫలితాలని తోకల శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.రేవంత్ రెడ్డి ప్రజలకు ముఖ్యమంత్రిగా కాకుండా ఢిల్లీ పర్యటనలకే పరిమితమైన సీఎం అన్నారు. మున్సిపల్ శాఖ మంత్రిగా ఆయన ప్రాధాన్యత ప్రజా సేవ కాదు కమీషన్లే అన్నారు.సమస్యలు పరిష్కరించలేని,ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే,ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కే కాంగ్రెస్ పాలన తెలంగాణకు అవసరం లేదని ఆయన తేల్చిచెప్పారు.ప్రతి సమస్యపై,ప్రతి వీధిలో ప్రజలతో కలిసి బీజేపీ పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## ఆదివాసులపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

**నర్సాపూర్ ఆదివాసీ గూడెంలో సీపీఎం నాయకుల పర్యటన**
**తెగిపోయిన బ్రిడ్జి రోడ్డు పరిశీలన**
**బ్రిడ్జి,రోడ్డు నిర్మాణం కోసం బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాప్ కార్యాలయం వరకు పాదయాత్ర**







**బెల్లంపల్లి,ఆగస్టు22(సూర్య రేఖ)** మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని నర్సపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సోయం లచ్చు పటేల్ గూడెంకు దారిలో ఉన్న తాత్కాలికంగా ఏర్పాటు చేసిన బ్రిడ్జి ఇటీవల కురిసిన భారీ వర్షాల మూలంగా తెగిపోవడం జరిగింది.ప్రతి సంవత్సరం ఇదే పరిస్థితి కొనసాగుతున్న బిజెపి, బిఆర్ఎస్,కాంగ్రెస్ ప్రభుత్వాలు నిధులు కేటాయించి బ్రిడ్జిని నిర్మాణం చేసి,రోడ్డు వేయలేకపోయారు.దీన్నిబట్టి చూస్తుంటే ఆదివాసీల పట్ల ఈ ప్రభుత్వాలకు ఎంత ప్రేమ ఉన్నదో అర్థమవుతుంది.గత పది రోజుల క్రితం బ్రిడ్జి తెగిపోయి ఆదివాసీలకు బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి ఈ విషయాన్ని అధికారులకు వినతిపత్రం ఇచ్చినా కూడా నేటికీ పరిష్కారం చేయలేదు.దేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడిచిపోయిన ఒక చిన్న బ్రిడ్జి కూడా కట్టలేని విధంగా పరిపాలన కొనసాగిందని కన్పిస్తుందని తెలిపారు.ఆదివాసీల అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వాలకు నాయకులకు సోయం లచ్చు పటేల్ గూడెం ఆదివాసీల గోస ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు.తక్షణమే ప్రభుత్వాలు అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణం,రోడ్డు పనులు చేపట్టకపోతే బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు లచ్చు పటేల్ గూడెం నుంచి పాదయాత్ర చేపడతామని,సమస్య పరిష్కారం అయ్యేంతవరకు క్యాంపు కార్యాలయం వద్దనే దీక్షలు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంకె రవి సిపిఎం జిల్లా కార్యదర్శి,దాగం రాజారాం తాండూరు మండల కార్యదర్శి,బొల్లం రాజేశం మండల కమిటీ సభ్యులు నాయకులు జేనేని రాజయ్య,గ్రామ మాజీ సర్పంచ్ కుర్శింగ బాపురావు తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు,ఆదివాసీలు,ఆత్రం బాదిరావు తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం టిఏజి ఎస్ మండల కన్వీనర్, సోయం గంగారాం గ్రామ పటేల్,సోయం పార్వతి రావు,కడం వెంకటేష్ కుర్శింగ చిన్ను,పెంద్రం మారుతి,తుమ్రం జంగు,ఆత్రం శివ ప్రసాద్ సోయం ఈశ్వరి,కుర్శింగ విజయ లక్ష్మి,కుర్శింగ జంగు బాయి,ఆత్రం బిజుల తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్‌లో మహిళలను వేధిస్తే, ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు..

**అంతర్జాలంలో యువతికి అసభ్యకర మెసేజ్ లు పంపి వేధిస్తున్న వ్యక్తి అరెస్ట్ సిఐ శశిధర్ రెడ్డి**

**మందమర్రి,ఆగస్టు22(సూర్యరేఖ)** వర్క్ ఫ్రమ్ హోమ్ సాఫ్ట్‌వేర్ గా మందమర్రి పట్టణానికి చెందిన ఉద్యోగినికి నకిలీ ఈమెయిల్ ఐడి సృష్టించి అసభ్యకర అశ్లీల వీడియోలను యువతి చరవాణికి పంపిస్తూ మానసికంగా వేధించడంతో మనోవేదనకు గురైన యువతి ఫిర్యాదు మేరకు మందమర్రి ఎస్సై శివనీతి రాజశేఖర్ శుక్రవారం వ్యక్తిని అరెస్టు చేసి ఐటీ చట్టం కింద కేసు నమోదు చేశారు.పట్టణానికి చెందిన ఒక యువతి,ప్రస్తుతం ఇంటి నుండి (వర్క్ ఫ్రమ్ హోమ్)సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నా క్రమంలో ఆమెకు మార్చి 2025 నుండి,గుర్తు తెలియని వ్యక్తి ఒక నకిలీ ఈమెయిల్ ఐడి సృష్టించి,ఆమె స్నేహితులను ట్యాగ్ చేస్తూ,పదేపదే అసభ్యకరమైన అశ్లీలమైన సందేశాలు పంపుతూ తీవ్రంగా వేధించడం ప్రారంభించాడు.ఈ వేధింపులు రోజురోజుకు ఎక్కువవడంతో బాధితురాలు 2025 జూన్ 7వ తారీఖున మందమర్రి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.అట్టి పిర్యాదు మేరకు మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు.అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి,నకిలీ ఈమెయిల్ ఐడి మూలాలను గుర్తించి,ఈ నేరానికి పాల్పడింది సికింద్రాబాద్ కృష్ణనగర్, మౌలాలికి చెందిన నెల్లి నిఖిల్ బాబు (29)అని నిర్ధారించారు. పాలసీ అడ్వైజర్,స్టార్ హెల్త్,హైదరాబాద్ ప్యారడైజ్ బ్రాంచ్ లో పని చేస్తున్న నిందితుడిని శుక్రవారం హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకుని మందమర్రి పట్టణానికి తరలించి విచారణ చేపట్టారు. నిందితుడు తన నేరాన్ని అంగీకరించడంతో నేరానికి ఉపయోగించిన మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా సిఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ... బాధితురాలు గతంలో హైదరాబాద్‌లో పనిచేస్తున్నప్పుడు నిందితుడు నిఖిల్ బాబు ఆమె సహోద్యోగి,అతను బాధితురాలిని ప్రేమిస్తున్నానని చెప్పగా,ఆమె తిరస్కరించిందని,ఆ కోపంతో ఆమెపై పగ పెంచుకుని,ఆమె ప్రతిష్టకు భంగం కలిగించాలనే దురుద్దేశంతో ఈ నీచమైన చర్యకు పాల్పడ్డాడని తెలిపారు.మహిళల భద్రతకు తెలంగాణ పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని,ఆన్‌లైన్‌లో వేధించే వారిని ఎంతటివారైనా వదిలిపెట్టేది లేదని సిఐ శశిధర్ రెడ్డి హెచ్చరించారు.ఈ సంఘటన నేపథ్యంలో సైబర్ నేరాల బారిన పడకుండా, అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు పోలీస్ శాఖ పలు సూచనలు చేశారు. వ్యక్తిగత సమాచారం పట్ల జాగ్రత్త,మీ ఈమెయిల్ ఐడి,ఫోన్ నంబర్, వ్యక్తిగత ఫోటోలు ఇతర సున్నితమైన సమాచారాన్ని అపరిచితులతో కానీ నమ్మకం లేని వ్యక్తులతో పంచుకోవద్దనని ఫేస్‌బుక్,ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ఖాతాలలో మీ ప్రైవసీ సెట్టింగ్‌లను ‘ఫ్రెండ్స్ ఓన్లీ’ లేదా ‘ప్రైవేట్’గా ఉంచుకోవాలని,మీ ఫ్రెండ్ లిస్ట్‌ను కూడా ఇతరులకు కనబడకుండా చూసుకోవలన్నారు. అలాగే మీ ఆన్‌లైన్ ఖాతాలన్నింటికీ ఊహించడానికి వీలు లేని బలమైన పాస్‌వర్డ్‌లను ఉపయోగించాలని, అన్ని ఖాతాలకు ఒకే పాస్‌వర్డ్ వాడరాదని వేధింపులకు స్పందించవద్దని,ఎవరైనా ఆన్‌లైన్‌లో మిమ్మల్ని వేధిస్తుంటే వారికి తిరిగి సమాధానం ఇవ్వరాదని, వారి సందేశాలకు స్పందించడం వల్ల వేధింపులు మరింత పెరిగే అవకాశం ఉందని సూచించారు. వేధింపులకు సంబంధించిన ఈమెయిల్స్ మెసేజ్‌లు, ఫోటోలు కామెంట్లను స్క్రీన్‌షాట్‌లు తీసి భద్రంగా దాచుకోవాలని,ఇవి పోలీసులకు ఫిర్యాదు చేయడానికి కీలకమైన సాక్ష్యాలుగా ఉపయోగపడతాయని స్పష్టం చేశారు.మిమ్మల్ని వేధిస్తున్న వ్యక్తి ఖాతాను వెంటనే బ్లాక్ చేయలని, సంబంధిత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌కు రిపోర్ట్ చేయలని తెలిపారు. ఎటువంటి ఆన్‌లైన్ వేధింపులు ఎదురైనా ఏమాత్రం ఆలస్యం చేయకుండా, భయపడకుండా వెంటనే దగ్గరలోని పోలీస్ స్టేషన్‌లో కానీ జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కుకాల్ చేయాలని లేని పక్షంలో వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయలని,మీ వివరాలు గోప్యంగా ఉంచబడతా యని మీ భద్రత మా బాధ్యత అని సిఐ స్పష్టం చేశారు.



# గ్రామ గ్రామాన పనుల జాతర.



షబ్బీర్ అలీ

**కామారెడ్డి,ఆగస్టు22(సూర్య రేఖ):** కామారెడ్డి నియోజకవర్గం మాచారెడ్డి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.సర్దపూర్ తండాలో గ్రామపంచాయతీ భవన శంకుస్థాపన రూ.20 లక్షలతో,నెమలిగుట్ట తండాలో అంగన్ వాడి భవన శంకుస్థాపన రూ.12 లక్షలతో,మద్రి తాండలో గ్రామపంచాయతీ భవన శంకుస్థాపన రూ.20 లక్షలతో,గుంటి తాండ లో గ్రామపంచాయతీ భవన శంకుస్థాపన రూ.20 లక్షలతో,వెనుకతాండలో అంగన్ వాడి భవన శంకుస్థాపన రూ.12 లక్షలతో,వడ్డెర కాలనీలో గ్రామ పంచాయతీ భవన శంకుస్థాపన రూ.20 లక్షలతో,అలాగే పాల్వంచ మండలం వాడి గ్రామంలో గ్రామపంచాయతీ భవన శంకుస్థాపన రూ.20 లక్షలతో,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు,ఇండ్ల పనుల ప్రారంభం ఆహార భద్రత కార్డులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ..గ్రామ గ్రామాన తిరుగుతుంటే ప్రజల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందన్నారు.10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ప్రజలు మనోవేదనకు గురయ్యాన్నారు. సమస్యలు చెప్పుకుందామంటే నాయకులు గ్రామాల్లోకి వచ్చేవారు కాదు ఎవరైనా సమస్యలు చెప్పుకుందామంటే బెదిరింపులకు గురి అయ్యేవార న్నారు.బిఆర్ఎస్ పాలనలో పది సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు రాలేదు, పేదలకు ఇల్లు రాలేదు బిఆర్ఎస్ నాయకులు మాత్రం లక్షాధికారులు అయ్యారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వం వారి అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. రేవంత్ రెడ్డి పేద ప్రజల పక్షాన పోరాటం చేస్తూ వారికోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నార న్నారు.ఇందిరమ్మ కలలను సహకారం చేస్తూ ఇల్లులేని నిరుపేదలు ఉండకూడదని ప్రతి ఒక్కరికి ఇల్లు అందేలా చూస్తున్నామన్నారు.తొమ్మిది రోజుల్లో రూ.9,000 కోట్లు రైతు భరోసా అందించి రైతులను ఆదుకున్నామన్నారు.రైతు భీమా అందిస్తున్నామ న్నారు.సకాలంలో వారికి ఎరువులు అందించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. నిరుపేదలకు నియోజకవర్గానికి 3500 ఇంద్రమ్మ ఇండ్లను అందిస్తున్నామన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణము పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. 200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు.రూ.500 కే వంట గ్యాస్ అందిస్తున్నామన్నారు.ఉచితంగా నిరుపేదలకు సన్న బియ్యం చౌక ధర దుకాణల ద్వారా అందిస్తు న్నమన్నారు.మహిళా సంఘాలకు మహిళ సమైక్యలకు పెద్ద ఎత్తున నిధులు అందిస్తూ వాళ్లను కోటీశ్వరులను చేసే ప్రయత్నం చేస్తున్నామన్నారు. పేదలకు వైద్యం కొరకు రూ.10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సింగరావు,పల్లె రమేష్ గౌడ్,గణేష్ నాయక్,బ్రహ్మానందరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు,సుతారి రమేష్, ఇంద్ర సేనా రెడ్డి స్వామి నరసింహారెడ్డి రాజు నాయక్ కొమురయ్య రమేష్ లక్ష్మీరాజ్యం చంద్ర నాయక్,దేవి సింగ్,రాము తదితరులు పాల్గొన్నారు.

# పనుల జాతరతో పల్లెల్లో నిజమైన అభివృద్ధి పండుగ





**ఘనంగా పనుల జాతర 2025 ప్రారంభం**

**ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్**

**మందమర్రి,ఆగస్టు22(సూర్యరేఖ)** గ్రామీణాభివృద్ధి,ఉపాధి,గ్రామ పంచాయతీల్లో మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనుల జాతర2025 కార్యక్రమాన్ని చేపట్టిందని ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్ అన్నారు.ఉపాధి హామీ పథకం,స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ,పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, గ్రామీణ మంచినీటి సరఫరా వంటి కీలక విభాగాల ద్వారా ప్రజలకు ప్రయోజనం చేకూర్చే విధంగా ప్రభుత్వం పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభించింది.ఈ కార్యక్రమంలో ఉపాధి నిధుల ద్వారా ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా కింద పశువుల పాకలు,గొర్రెల షెడ్లు,కాంపోస్టు గుంతలు,కోళ్ల ఫారాల నిర్మాణం,పొలం బాటలు నర్సరీల పెంపకం,జల నిధి పథకం కింద చెక్ డ్యాములు,ఊట కుంటల నిర్మాణాలు చేపట్టనున్నారు.అలాగే స్వచ్ఛ భారత్ మిషన్ కింద ప్లాస్టిక్ వ్యర్థ యూనిట్లు,సెగ్రిగేషన్ షెడ్లు,కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ లు,గ్రామీణ రహదారులు,కమ్యూనిటీ టాయిలెట్లు,అంగన్వాడి గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం,పాఠశాలల్లో మరుగుదొడ్లు వంటి పనులు చేపట్టనున్నారు.ఈ కార్యక్రమంలో బాగంగా మండలంలోని సాండ్రోన్ పల్లి గ్రామ పంచాయతీలో చేపట్టిన అంగన్వాడీ భవన నిర్మాణానికి ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్ శుక్రవారం ఉపాధి హామీ సిబ్బందితో కలిసి భూమి పూజ నిర్వహించారు.అలాగే అందుగులపేట గ్రామ పంచాయతీలో నిర్మాణం పూర్తయిన పనులను ప్రారంభించిన అనంతరం ఇంకుడు గుంతలు పశువుల పాకల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.గ్రామ పంచాయతీలో చేపట్టిన పశువుల పాక,పాఠశాలల ప్రహరీ గోడలకు మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకంలో 100 రోజుల పాటు నిబద్ధతో పని చేసిన దివ్యాంగుడికి అలాగే గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న ఎంపీడబ్ల్యూ వర్కర్ లను వారి సేవలకు గుర్తింపుగా ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ఏం రాజేశ్వర్ మాట్లాడుతూ..పల్లెల్లో ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా జల సంరక్షణ వ్యవసాయ అభివృద్ధి జీవన ప్రమాణాల పెరుగుదలకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుం దని,గ్రామాల్లో నిజమైన అభివృద్ధి పండుగ అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రామచందర్ కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి కడారి జీవన్,సంబంధిత పంచాయతీ కార్యదర్శి ఎంపీఓ,ఎపీవో రజియా సుల్తానా టిఏలు ఎఫ్ఏలు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఛలో సచివాలయం,సేవ్ తెలంగాణ కార్యక్రమానికి బయలుదేరిన భాజపా నాయకుల అరెస్ట్

**కాసిపేట,ఆగస్టు22(సూర్యరేఖ)** ఛలో సచివాలయం,సేవ్ తెలంగాణ కార్యక్రమానికి బయలుదేరిన భాజపా నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపద్యంలో శిథిలావస్థకు చేరిన రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ బాగు చేయాలని శుక్రవారం ఛలో సచివాలయం సేవ్ తెలంగాణ పేరుతో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు పిలుపునిచ్చిన నేపద్యంలో కాసిపేట మండల అధ్యక్షులు సూరం సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఛలో సచివాలయానికి బయలుదేరిన కాసిపేట మండల నాయకులను దేవాపూర్ పోలీసులు అడ్డుకొని ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సూరం సంపత్ కుమార్ మాట్లాడుతూ. అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించారు. తెలంగాణరాష్ట్రంలో నడుస్తున్నది ప్రజా పాలన కాదని పోలీసుల పాలన అని మండిపడ్డారు. ఎన్ని అక్రమ అరెస్టులు చేసిన ప్రజలకోసం తెలంగాణ కోసం భారతీయ జనతాపార్టీ ఎల్లవేళలా ఉద్యమాలు చేస్తుందని తెలియజేశారు. అరెస్ట్ అయిన వారిలో మండల ప్రధాన కార్యదర్శి రెడ్డి బాలరాజు ఉపాధ్యక్షులు భాకి కిరణ్,దోమల రామచందర్, కార్యదర్శి చొప్పదండి విష్ణువర్ధన్ లు ఉన్నారు.



## ఐటిఐలో అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులు..


**పాతబస్తీ ఐటిఐలో రోబోటిక్స్ కోర్సుల్లో ప్రవేశాలకు 28వ తేదీ వరకు అవకాశం..**

**ప్రిన్సిపాల్ ఎన్. రేణుక**




**రాజేంద్రనగర్,ఆగస్టు22(సూర్యరేఖ)** అధువాతన సాంకేతికతతో కూడిన విద్యను అందిపుచ్చుకుంటే ఉద్యోగం సాధించుకువడంతో పాటు ఉపాధి రంగాల స్థాపనకు దోహద పడుతాయని పాతబస్తీ తాడ్ బన్ వద్ద గల ఐటీఐ మరియు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రిన్సిపాల్ ఎన్. రేణుక అన్నారు.అందు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐటిఐలతో ఏటిసిలను స్థాపించి పేద విద్యార్థులకు ఆధునాతన సాంకేతిక విద్యను చేరువ చేసేందుకు కొత్త కోర్సులను అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు తెలిపారు.ఈ మేరకు శుక్రవారం ఆమె మాట్లాడుతూ...పాతబస్తీ ఐటిఐ మరియు ఏటీసీలో పదవ తరగతి ఉత్తీరులైన విద్యార్థులకు పలు వృత్తి, ఉపాధి విద్య కోర్సులతో పాటు పారిశ్రామిక రోబోటిక్స్ మరియు డిజిటల్ తాయారీ సాంకేతిక నిపునత్వం కోర్సులో ప్రవేశాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు టెన్త్ క్లాస్ మెమో,బదిలీ సర్టిఫికెట్ బోనఫైడ్,ఆధార్ కార్డు,ఒక పాస్పోర్టు సైజ్ ఫోటోతో నేరుగా ఐటిఐకి వచ్చి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని,స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ కొనసాగు తుందని ఆమె చెప్పారు.ఈనెల 28వ తేదీ వరకు టాటా టెక్నాలజీన్ సంయుక్త ఒప్పందం మేరకు ఇండస్ట్రీయల్ రోబోటిక్స్ మరియు డిజిటల్ మ్యాన్ పాక్చరింగ్ టెక్నిషియన్ కోర్సులో చేరడానికి అవకాశం కలిస్తున్న ట్లు తెలిపారు.అడ్వాన్స్ టెక్నాలజీలో ఇంజనీరింగ్ డిజైనింగ్ టెక్నిషియన్, సిఎన్ సి మిషన్ టెక్నాషియన్,వర్చువల్ అనాలైసియ అండ్ డిజైనర్ – ఎఫ్ఎమ్(ఫినిట్ ఎల్మెట్ మెథడ్) మ్యాన్పక్చరింగ్ ప్రాసెన్ కంట్రోల్ అండ్ ఆటోమెటిక్ టెక్నిషియన్, ఎలక్ట్రికల్ వెహికల్ మెకానిక్ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇలాగే రిఫ్రిజిరేటర్, ఎయిర్ కండీషన్ మెకానిక్ ఎలక్ట్రిషియన్ ఎలక్ట్రానిక్ మెకానిక్ ఫిట్టర్ మచినిస్ట్ మోటర్ వెహికల్ మెకానిక్, ప్లంబర్,వెల్డర్,కుట్టు టెక్నాలజీ కోర్సులు ఉన్నట్లు ఆమె ఆసక్తి గల అభ్యర్థులు టెన్త్ క్లాస్ ఉత్తీర్ణులై ఉండాలని ఏటీసీలో కోర్సు పూర్తి చేసుకునే విద్యార్థులకు భారత ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు టాటా సంస్థ ఉద్యోగ అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.విద్యార్థులు ఏడాదీ,రెండేళ్ల కాల పరిమితి గలపై కోర్సులతో చేరే మంచి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎన్.రేణుక కోరారు.

## నేతన్నల ముద్దుబిడ్డ,దివంగత ఆలే నరేంద్రకు ఘన నివాళులు




**నాంపల్లి,ఆగస్టు22 (సూర్యరేఖ)** హైదరాబాద్ టైగర్ గా పేరు పొందిన, నేతన్నల ముద్దుబిడ్డ దివంగత ఆలే నరేంద్ర జయంతి పురస్కరించుకొని నేషనల్ హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్ పీపుల్ వెల్ఫేర్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మంత్రి బాబు తమ కౌన్సిల్ తరపున ఆలే నరేంద్ర చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి బాబు మాట్లాడుతూ 1995 వ సంవత్సరంలో ఆప్కో ఉద్యోగుల జీతాలు ప్రభుత్వ ఉద్యోగుల జీతాలలో సగం కంటే తక్కువగా ఉన్న సమయంలో ఆప్కో స్టాఫ్ యూనియన్ ప్రకటించిన నిరవధిక సమ్మె పిలుపు మేరకు మా కౌన్సిల్ ముఖ్య సలహాదారుగా ఉన్న ఆలయ నరేంద్ర ఆధ్వర్యములో అప్పటి ఆప్కో స్టాఫ్ యూనియన్ అధ్యక్షులైన వర్ధన్నపేట ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు సహకారంతో హైదరాబాద్ లో బషీర్బాగులో ఉన్న ఆప్కో కేంద్ర కార్యాలయం ఎదుట జరిపిన సమ్మె ను జయప్రదం చేసారని కొనియాడారు.అప్పటి మేనేజింగ్ డైరెక్టర్ పిపి విలియమ్స్ ఐఏఎస్, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిలను ఆప్కో ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగుల వేతనముతో సమానంగా పెంచుటకు ఒప్పించి,అవగాహన పత్రం మీద సంతకం చేయించిన కారణంగానే అప్పటి నుండి ఆప్కో ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులతో సమానం వేతనాలు తీసుకుంటున్నారన్నారు.ఈ ఘనత దివంగత ఆలే నరేంద్రకే దక్కుతుందని అన్నారు.ఆలే నరేంద్ర సేవలను ఆప్కోఉద్యోగులు ఎప్పటికీ మరిచిపోరని,మరచిపోకూడదని అయన జయంతిని పురస్కరించుకొని నివాళులు అర్పించడం నాదృష్టంగా భావిస్తున్నానని నేషనల్ హ్యాండ్లూమ్ అండ్ టెక్సటైల్ పీపుల్ వెల్ఫేర్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మంత్రి బాబు తెలిపారు.

# చలో సెక్రటేరియట్ ముట్టడి..





## బిజెపి నేతలు అరెస్ట్,అంబర్ పేట పోలీస్ స్టేషన్ కు తరలింపు..

**ఉప్పల్,ఆగస్టు22(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు ఇచ్చిన పిలుపుమేరకు సేవ్ హైదరాబాద్ సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మార్నేని ఫణీంద్ర ఆధ్వ ర్యంలో సెక్రటేరియట్ చేరుకోవడం జరిగింది. చేరుకునే క్రమంలో లిబర్టీ అంబెడ్కర్ బొమ్మ వద్ద పోలీసులు అడ్డుకోవడం తో వాగ్వివాదం జరిగింది. పోలీసులు అరెస్ట్ చేసి అంబర్ పెట్ పోలీస్ స్టేషన్ తరలించారు. అరెస్ట్ అయిన వారిలో నాయకులు గొనె శ్రీకాంత్,గొనె అంజయ్య,చిలుకా నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు దత్త సాయి,ఆడెపు రమేష్,వెంకట్ ముదిరాజ్ సునీల్,బాలరాజ్ కుమార్ యాదవ్ గంజి శ్రీకాంత్,పోలోజు శ్రీనివా స్చారి,లు ఉన్నారు. ఈ సందర్భంగా మార్నేని ఫణిందర్ మాట్లాడుతూ... ప్రజా పాలన అంటూ ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డి తెలంగాణకు అవసరం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి – ఢిల్లీ పర్యటనలకే సీఎం పరిమితమయ్యారన్నారు. పురపాలక శాఖ మంత్రిగా కమిషన్లకే పనిచేసే రేవంత్ రెడ్డి తెలంగాణకు అవసరం లేదని ఆరోపించారు. ప్రజల కోసం తెలంగాణ కోసం బిజెపి పోరాటం కొనసాగిస్తుందని పేర్కొన్నారు.

# ఉప్పల్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి





**మాల బస్తీ రూ.92 లక్షలతో జరుగుతున్న డ్రైనేజ్ నిర్మాణ పనులు..**

**పనులను పరిశీలించిన కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,ఆగస్టు22 (సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ డివిజన్ మాల బస్తీలో రూ.92 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. డివిజన్ లోని అన్ని కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీలను నిర్మాణాలను చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి చెప్పారు. ఉప్పల్ డివిజన్ ను సమస్యలు లేని డివిజన్గా, ఆదర్శ డివిజన్గా తీర్చి దిద్దుతున్నట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.రాజ్ కుమార్ లింగంపల్లి రామకృష్ణ,సల్ల ప్రభాకర్ రెడ్డి అలుగులా అనిల్,బూత్కూరు మదన్ గౌడ్, కిషోర్ సంగీవ రవి నర్సింగరావు వేణు పద్మారావు దశరత్ బాబు నవీన్ కుమార్ శ్రీను ప్రశాంత్ బాలు వర్ధన్,కన్ని నయీం భాయ్ రియాజ్ అతీఫ్ వహీద్ ఆసిఫ్ జాఫర్ ఈహ్వార్ జంగయ్య ఎల్.నవీన్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,ఆగస్టు22 (సూర్యరేఖ)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఉప్పల్ లో వరంగల్ జాతీయ రహదారిపై సాగుతున్న పనులు గురించి చర్చించడం జరిగింది. ఏకకాలంలో ఎలివేటెడ్ కారిడార్,రహదారి పనులు ప్రారంభమయ్యాయి. కారిడార్,రహదారి విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించడంతో పాటు వెంటనే కారిడార్,రహదారి పనులను చేపట్టాలని, జీహెచ్ఎంసీ చేయగా తాజాగా జిహెచ్ఎంసి కాకుండా ఆర్ అండ్ బీ శాఖల అధికారులకు ఆదేశించడంతో పనులు జరుగుతున్నాయని ఆయన అన్నారు. ఉప్పల్–నారపల్లి వరకు ఎలివేటెడ్ కారిడార్ పనులను చేపట్టి ఏడేళ్లు దాటింది. సగం కూడా పనులు కాలేదు. మరోవైపు కింద రహదారి ఇటీవల కురుస్తున్న వర్షాలతో గుంతలు పడి అధ్వానంగా మారిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ రెండు రకాల పనులను సమన్వయంతో సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని ఆర్ అండ్ బీ ఆదేశించడంతో పనులు చకచక సాగుతున్నాయని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్టులు..

**నిజాంపేట,ఆగస్టు22(సూర్యరేఖ)** అఖిలపక్ష సంఘాల పిలుపు మేరకు మార్వాడీ గోబ్యాక్ అని శుక్రవారం తెలంగాణలో బంద్,కు పిలుపునివ్వడంతో నిజాంపేట పోలీసులు బిజెపి నాయకులను ముందు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ... మార్వాడీలకు బిజెపి పార్టీ మద్దతుగా ఉంటుందని భారత దేశంలో హిందువుల మంతా కలిసి మెలిసి ఉండాలన్నారు. బిజెపి నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,మండల ఉపాధ్యక్షులు సిద్ధరామిరెడ్డి,ఉన్నారు.




## ప్రజాస్వామ్య హక్కులను అణగదొక్కుతూ అక్రమ అరెస్టులా..

పడాల అనంత కృష్ణ



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు22(సూర్యరేఖ)** ప్రజల ప్రాణాలను పట్టించుకోని ఇలాంటి ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి బీజేపీ చలో సెక్రటేరియట్ పిలుపు నిచ్చినప్పుడు,ప్రజాస్వామ్య హక్కులను అణగదొక్కుతూ పోలీసులు నిర్దాక్షిణ్యంగా అరెస్టులు జరిపారని బీజేపీ అనుబంధ బీ.జే.వై.ఎం తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శులు పడాల అనంత కృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పడాల మాట్లాడుతూ...ప్రజల సమస్యలను గాలికి వదిలేసి ,అధికారుల నిర్లక్ష్యం కారణంగా గత కొన్ని రోజుల్లో హైదరాబాద్ లో అనేక మంది అమాయక ప్రాణాలు కోల్పోయారని,అయినా రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి ఎటువంటి స్పందన కనబడలేదన్నారు. ప్రజాస్వామ్య హక్కులను అణగదొక్కుతూ పోలీసులు నిర్దాక్షిణ్యంగా అరెస్టులు జరిపారని అన్నారు. అరెస్టు అయిన వారిలో ఓబీసీ మోర్చా జిల్లా వైస్ ప్రెసిడెంట్ ముకేశ్,చంద్రకాంత్ తదితరులు ఉన్నారు.

## ప్రజాసమస్యలను ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా..

గంధమల్ల ఆనంద్ గౌడ్.



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు22(సూర్యరేఖ)** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ప్రజాసమస్యలను ప్రశ్నించడానికి బిజెపి తెలంగాణ ఆధ్వర్యంలో ఇచ్చిన పిలుపు మేరకు సెక్రటేరియట్ ముట్టడి బయలు దేరితే అక్రమ అరెస్టులు చేస్తారాని బిజెపి ఓబిసి మోర్చా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..కరెంట్ షాక్కుతో చాలా మంది ప్రాణాలు కోల్పోవడం,వీదీ దీపాల సమస్యల,రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ,మంచి నీటి సమస్య,విద్యుత్ స్తంభాలు తీగల ద్వారా ప్రమాదకరమైన పరిస్థితి ప్రభుత్వ అశ్రద్ధకు నిరసన తెలిపితే అరెస్టులా అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకురాలు బండారి విజయలక్ష్మి, మల్కాజిగిరి కార్పొరేట్ సర్వన్,గోషామాల్ కార్పొరేటర్ లాల్ సింగ్,బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయం సహా కార్యదర్శి ప్రభు పూజారి,గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బంజారా ముద్దుబిడ్డ నేనావత్ దీపిక నాయక్ గోల్డ్ మెడల్..



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు22(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల ఒత్తు గుండ్ల తండా వాసి ప్రస్తుతం కార్వాన్ నియోజకవర్గం రాందేవ్ గూడ పద్మనగర్ కాలనీలో స్థిరపడ్డ బంజారా ముద్దుబిడ్డ రాజునాయక్ కూతురు నేనావత్ దీపిక నాయక్ ఆల్ ఇండియా కరాటే డో ఫెడరేషన్ నేషనల్ ఛాంపియన్షిప్ ఆధ్వర్యంలో ఛత్తీస్గడ్ లో జరిగిన ఆల్ ఇండియా కరాటే ఫెడరేషన్ నేషనల్ ఛాంపియన్స్ సిప్ 2025 లో గోల్డ్ మెడల్ సాధించింది. నేనావత్ దీపిక నాయక్ గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా కాలనీవాసులు ఘనంగా సన్మానించి,కూతురును ప్రోత్సహించినందుకు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో పద్మకళని వాసులు నర్సింహాచారి విట్టల్,రాజు,తుకారం నాయక్,రమేష్ నాయక్,బద్రీనాథ్,తులసి,రామ్ నాయక్,దన్ సింగ్ నాయక్,అనిల్ నాయక్,హరి నాయక్,తదితరులు పాల్గొన్నారు

# పద్మశాలి బిడ్డ రుద్రవికాస్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి





**రామంతపూర్ పద్మశాలి సంఘం..**
**కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన పద్మశాలి సంఘం**

**ఉప్పల్,ఆగస్టు22(సూర్యరేఖ)** పద్మశాలి బిడ్డ రుద్ర వికాస్ విద్యుత్ షాకు గురై మరణించిన నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని శుక్రవారం రామంత పూర్ పద్మశాలి సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.గత నాలుగు రోజుల కిందట కృష్ణాష్టమి సందర్భంగా రామంతపూర్ ఊరేగింపులో విద్యుత్ షాకు గురైన పద్మశాలిబిడ్డ, రుద్రవికాస్ (39) మరణించడం జరిగింది.ఈ సందర్భంగా వారికి రామంతపూర్ పద్మశాలి సంఘం ప్రగాఢ సాను భూతి తెలియజేస్తూ శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది.ఈ సందర్భంగా రామంతపూర్ పద్మశాలి సంఘం ముక్తకంఠంతో నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని వారికి ఇద్దరూ చిన్న పిల్లలు ఉన్నారు.కనుక ప్రత్యామ్నా య పరిస్థితులలో ప్రభుత్వాన్ని కోరుతూ కోటి రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని రామంత పూర్ పద్మశాలి సంఘం కోరడం జరిగింది. కార్యక్రమంలో రామంతపూర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు కొండ కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శి సిరిశాల విజయ ప్రకాష్, కోశాధికారి కొంగరిబాల చంద్రయ్య,సంయుక్త కార్యదర్శి గజం మురళి కార్యనిర్వాహక సభ్యులు సంఘం వేణు,కార్యవర్గ సభ్యులు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యదర్శి,ఉలుగొండ నారాయణదాసు పండాల నర్సిములు,తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రైవేట్ పాఠశాలల చైర్మన్ పివి రామనర్సయ్య క్రమశిక్షణ కమిటీ చైర్మన్, వనం యాదగిరి దేవస్థాన కమిటీ చైర్మన్ జన్ను వెంకటయ్య, ఫౌండ ర్,సకినాల కృష్ణ ఫౌండర్ దాసు సురేష్, రాపోలు బిక్షమయ్య చెడుదీపి గోపి తదితరులు పాల్గొని వారిని ప్రభుత్వం ఆదుకోవాల్సిందిగా కోరారు.

# టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన ఉప్పల్ కాంగ్రెస్ నేతలు





**ఈ నెల 24 నుంచి చేపట్టనున్న పాదయాత్రలో పాల్గొనాలని విజ్ఞప్తి చేసిన టీపీసీసీ అధ్యక్షులు**

**ఉప్పల్,ఆగస్టు22 (సూర్యరేఖ)**టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని పీసీసీ మాజీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి బౌరంపే టకృష్ణ ,ఎ.బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ సుర్వి మురళి గౌడ్,రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడ బోయిన గిరిబాబు తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మలి విడత పాదయాత్ర ఈ నెల24వ తేదీ నుంచి ప్రారంభం కానుందని కరీంనగర్ జిల్లాచొప్పదండిలో ఈ జనహిత పాదయాత్ర ద్వారా మహేశ్ గౌడ్ మరోమారు ప్రజల్లోకి వెళ్లనున్న పాదయాత్రలో పాల్గొవాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు.

# విశాల రక్తదాన శిబిరం-2025








**బ్రహ్మకుమారీస్ బెల్లంపల్లిశాఖ ఆధ్వర్యంలో మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటీ రక్తదాన శిబిరం..**

**బెల్లంపల్లి,ఆగస్టు22(సూర్యరేఖ)** బెల్లంపల్లి బ్రహ్మకుమారీస్ శాఖ ఆద్వర్యంలో రాజయోగిని దాటి ప్రకాశమణి 18వ పుణ్య తిథి విశ్వబంధుత్వ దినోత్సవం సందర్భంగా విశాల రక్తదాన శిబిరం -(2025) నిర్వహించడం జరిగింది. మంచిర్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వారీ సహాయ సహకారాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దాదాపు యాభై మంది రక్తదాతలు రక్తదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెల్లంపల్లి సబ్ కలెక్టర్ సాయిమనోజ్ చేతుల మీదుగా రిబ్బిన్ కటింగ్ చేయించి జ్యోతి ప్రజ్వలన ద్వారా కార్యక్రమం ప్రారంబించడం జరిగింది.రక్తదాతల ద్వారా రక్తదాన కార్యక్రమం ప్రారంభించిన అనంత రం సబ్ కలెక్టర్ తన సందేశంలో భాగంగా ఈరక్తదానం అన్ని దానాలకంటే.చాలా గొప్పదన మని,ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న బ్రహ్మకుమారీస్ సంస్థ, రెడ్ క్రాస్ సొసైటి వారిని అభినందించడం బెల్లంపల్లి పట్టణ బ్రహ్మకుమారీస్ సంస్థ నిర్వాహాకులు మాట్లాడుతూ ఆత్యవసర సమయాలు, ప్రమాదాలు జరిగినపుడు రక్తం చాల అత్యవసరమని,రక్తదాతలుగా ముందుకు వచ్చిన వారి రక్తదానం ఎంతో మంది ప్రాణాలు కాపాడ డానికి ఉపయోగపడుతుందని ఎంతో గొప్పసేవగా అభివర్ణించారు.రెడ్ క్రాస్ సోసైటీ మంచిర్యాల జిల్లా నుండి రాష్ట్ర సభ్యులు వి.మధుసుదన రెడ్డి,జిల్లా కమిటి సభ్యులు కాసర్ల శ్రీనివాసు మాట్లాడుతూ.. ఒక వ్యక్తి ఇచ్చే రక్త దానం ముగ్గురు వ్యక్తుల ప్రాణాలను,ఆరోగ్యానికి ఉపయో గం అవుతుందని చెప్పారు.అత్యంత అమూల్యమైన సమయం కేటాయించిన సబ్-కలెక్టర్ సాయి మనోజ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తు రెడ్ క్రాస్ సొసైటి రాష్ట్ర సభ్యులు వి.మధుసూదనారెడ్డి కాసర్ల శ్రీనివాస్ బృందం బెల్లంపల్లి డిప్యూటీ డిఎం హెచ్ ఓ ఆఫీసు తరవున సేవలందించిన డా.సుధాకర్ నాయక్ డా.జుబేద్ బృంద సభ్యులకు రక్తదానంలో పాల్గొన్న రక్తదాతలను,హాజరయిన సభ్యులకు,సేవలో పాల్గొన్న మల్లేశ్వరి,సురేందర్ నాగరాజు,కావ్య, స్వరూప,శ్రీనివాస్ పావని అవిన్ వర్ధన్ ఎర్ర సువర్ణ, రవికుమార్,లు పాత్రికేయుల కు పీకే. పద్మ,బికే. కైవల్యలు కృతజ్ఞతలు తెలియజేసారు.

## కుటుంబ సమస్యలతో మహిళ ఉరివేసుకుని ఆత్మహత్య..



**నిజాంపేట,ఆగస్టు22(సూర్యరేఖ)** కుటుంబ సమస్యల వల్ల మహిళ మనస్థాపం చెంది ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన నిజాంపేట మండలం కల్వకుంట గ్రామంలో చోటుచేసుకుంది.ఈ మేరకు పోలీసులు తెలిపిన కథనం ప్రకారం తాళ్లపల్లి గ్రామానికి చెందిన గంగమణి(50)గత సంవత్సరం క్రితం ఆమె భర్త అంజయ్య,ఆత్మహత్య చేసుకోగా అతనికి 5 లక్షల రైతు బీమా రావడంతో తరచుగా తన కుటుంబ సభ్యులతో గొడవ కావడంతో పెద్దల సమక్షంలో రైతు బీమా డబ్బులను ఇద్దరు కొడుకులు కూతురు పంచుకున్నారు.తండ్రి సంవత్సరి కంకు డబ్బులు అడుగు గొడవ పెట్టుకుని బయటకు వెళ్లిపోయారు. కుటుంబ సమస్యలు భరించలేక శుక్రవారం కల్వకుంట గ్రామ శివారులో గల నాగేశ్వర్ రెడ్డి మామిడి తోటలో చీరతో ఉరి వేసుకుని మరణించడం జరిగింది.మృతురాలు పెద్ద కుమారుడు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్ పేర్కొన్నారు.

## రైతులకు యూరియా అందిస్తున్న అధికారులు



**నిజాంపేట,ఆగస్టు22(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో శుక్రవారం ఎఫ్పిఓ(ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్)ద్వారా నస్కల్ చల్మెడ,రాంపూర్,నందగోకుల్ గ్రామాల రైతు లకు 20 మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు యూరియాను వరి పంటలో 3 దఫాలుగా చల్లు కొని అధిక మోతాదులో వాడకం తగ్గించాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమం లో మండల తాహసిల్దార్ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి శ్రీరామ్..




**నిజాంపేట,ఆగస్టు22(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని శుక్రవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్ సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు.బీపీ షుగర్ పేషెంట్లకు సకాలంలో మందులను అందించాలని డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ లాంటి వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి కృష్ణ,ఏఎన్ఎం బాలమణి,ఆశా వర్కర్లు బండారి లక్ష్మి,కొమ్మట బాలమణి,తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రగతి ధర్మారంలో కరెంటు అంతరాయం..



**నిజాంపేట,ఆగస్టు22 (సూర్యరేఖ)** రామాయంపేట మండల పరిధిలోని ప్రగతి ధర్మారం సబ్స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు శనివారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ ఏఈ గణేష్,ఓ ప్రకటనలో తెలిపా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రగతి ధర్మారం 33/11కెవి సబ్స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని దీనికి గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.

# సత్యనారాయణను పరామర్శించిన పరమేశ్వర్‌రెడ్డి





**ఉప్పల్,ఆగస్టు22(సూర్యరేఖ)** రామంతాపూర్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సత్యనారాయణ ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి రామంతాపూర్‌లోని సత్యనారాయణ ఇంటికి వెళ్లి పరామర్శించారు. సత్యనారాయణ త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి కోరారు. కాంగ్రెస్ పార్టీ సత్యనారాయణకు అండగా నిలుస్తుందన్నారు. అవసరమైతే ప్రభుత్వం తరుపున సీఎంఆర్ఎఫ్ ద్వారా కూడా అవసరమైన వైద్యాన్ని కూడా అందించనున్నట్టుగా చెప్పారు. ఈ కార్యక్రమంలో వలపు శ్రీకాంత్ యాదవ్,జలీల్ పాషా ఉపేందర్ రెడ్డి సందీప్ భాస్కర్,పాల్గొన్నారు.

# గోల్డెన్ మటన్ అండ్ చికెన్ సెంటర్ ను లాంఛనంగా ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,ఆగస్టు22(సూర్యరేఖ)**చిల్కానగర్ డివిజన్ లోని ప్రశాంత్ నగర్ రిలయన్స్ మార్ట్ పక్కన నూతనంగా ఇబ్రహీం జకీరియా,గౌస్,లు ఏర్పాటు చేసిన గోల్డెన్ మటన్ చికెన్ సెంటర్ ని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్,తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా సొంత వ్యాపారాన్ని ఏర్పాటు చేసుకోవడం చాలా గొప్ప విషయమని, ప్రజలకు మెరుగైన,సరసమైన ధరలకు మటన్ చికెన్‌ను అందించాలని సూచించారు. అదేవిధంగా వారి వ్యాపారం అంచలంచలుగా ఎదిగివారు బాగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఎద్దుల కొండల్రెడ్డి,కోకొండ జగన్ బాలకృష్ణ గౌడ్,బజార్ జగన్నాథ్ గౌడ్, రామాంజనేయులు శ్యామ్ ఎండీ.అసద్ మార్క శీను ఫారూఖ్ ఉబేద్,రాకేష్ ,తిరుపతి సాయి కిరణ్ ప్రవీణ్, వాసు,తదితరులు పాల్గొన్నారు.

# చెట్ల కొమ్మలను తొలగింపు కార్యక్రమం చేపట్టిన ఆకారపు అరుణ్ పటేల్





**ఉప్పల్,ఆగస్టు22 (సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్ లో ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాలతో పలు కాలనీలో వృక్షాలకు తగులుకొని విద్యుత్ తీగలు ఉండడం పరిశీలించిన ఉప్పల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ స్పందించారు. రాబోయే వినాయక చవితికి ప్రజలు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండడానికి ముందే జాగ్రతలు తీసుకొని విద్యుత్ తీగలకు ఆనుకుని ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ... వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో పోలీసులు సూచించే సూచనలు పాటిస్తూ జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సంబంధిత అధికారులు దృష్టి కానీ తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## శ్మశాన వాటికలో సోలార్ లైట్లు ఏర్పాటు చేయండి..

**మందమర్రి,ఆగస్టు22(సూర్యరేఖ)** ముస్లిం మైనార్టీలకు చెందిన స్మశాన వాటికలో (కబరేస్తాన్)కొత్త సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని రిపబ్లికల్ పార్టీ ఆఫ్ ఇండియా(ఏ)పార్టీ ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండి రహమత్ ఖాన్ కోరారు. ఈ మేరకు పని చెయ్యని లైట్లను తీసివేసి వాటి స్థానంలో కొత్త సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరుతూ రిపబ్లికల్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ)పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ పురపాలక సంఘం కమిషనర్ తుంగపిండి రాజలింగుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రహమత్ ఖాన్ మాట్లాడుతూ...పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల వెనకాల గల ఈద్గా దగ్గరలో ముస్లిం మైనార్టీలకు చెందిన స్మశాన వాటిక (కబరేస్తాన్)లో ఏర్పాటు చేసిన సోలార్ లైట్లు పనిచేయకపోవడంతో మరణించిన వారిని రాత్రి వేళల్లో పూడ్చి పెట్టాలంటే వెలుతురు లేక వారి



బంధువులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ముస్లిం మైనార్టీ ప్రజల సమస్యను దృష్టిలో పెట్టుకొని తక్షణమే పాతవాటి స్థానంలో కొత్త సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి పులిపాక శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు గుడికందుల తిరుపతి,జిల్లా ఉపాధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి మామిపెల్లి ప్రకాష్ నాయకులు దర్శనాల వెంకటస్వామి,కన్నూరి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ ముందస్తు అరెస్ట్..



**ఉప్పల్,ఆగస్టు22(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు సేవ్ హైదరాబాద్ పేరిట శుక్రవారం సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమం చేపట్టగా ముందస్తుగా హబ్సిగూడ కార్పోరేటర్ కక్కిరేణి చేతన హరీష్,ను ఉప్పల్ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కక్కినేని చేతన హరీష్ మాట్లాడుతూ... హైదరాబాద్ ప్రజలు అనునిత్యం సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుందని ఆమె ఆరోపించారు. పాలకులను ప్రశ్నించేందుకు బిజెపి పార్టీ ఎప్పుడు ముందుంటుందని పేర్కొన్నారు. ముందస్తు అరెస్టులు చేసినంత మాత్రాన ప్రజా సమస్యలపై నిలదీయడం బిజెపి పార్టీ మానదని వెల్లడించారు.

## నష్టపోయిన పంటలకు పరిహారం అందించాలలి..

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి వినతి పత్రం**



**నారాయణపేట,ఆగస్టు22(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లాలో నెల రోజుల నుండి అత్యధిక వర్షం కురిసిన సందర్భంగా అన్ని మండలాల్లో సాగు చేసిన పంటలు పత్తి,కంది,పెసర,మినుము,జొన్న, ఆముదము వివిధ పప్పుధాన్యాలు,కూరగాయలు వర్షానికి కృళ్లిపోయి ఎదుగుదల నిలుపుదళ కావడం జరిగింది. రెండు నెలల కావస్తున్న వర్షం ప్రతిరోజు ముసురు వానలతో రైతులకు పరిస్థితి ఆందోళన కలిగిస్తున్నది. చాలామంది రైతులు కూలీల ద్వారా కలుపులు తీసి ఎరువులు, మందులు మొక్కలకు వెదజల్లి,పిచికారి చేయడం జరిగింది. ఆర్థికంగా ఖర్చులు పెట్టడం జరిగిన సందర్భంగా ఇప్పుడు మొక్కలు కూలిపోయి ఎదుగుదల నిలుపుదల చేయడం జరిగిన సందర్భంగా ఇప్పుడు మొగ్గదశ, కాయదశ కుళ్ళి పోతున్నాని,రైతు దిక్కుతోచని దీన స్థితిలో ఉన్నారు. ప్రభుత్వమే ఆదుకొని జిల్లాలో అన్ని పంటలకు నష్టపరిహారం అందించాలని వ్యవసాయశాఖ జిల్లా డైరెక్టర్ జాన్ సుధాకర్,కి వినతి పత్రం సమర్పించడం జరిగినది. అందులో భాగంగా భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్రజోనల్ కార్యదర్శి వెంకోబ,జిల్లా సాయ కార్యదర్శి ప్రభు మిస్కిన్ కోశాధికారి రంగారెడ్డి,మండల అధ్యక్షుడు గడప శ్రీనివాస్ శాసనపల్లి సింగారం నరసింహులు,నగర అధ్యక్షుడు ఆకుల వెంకటప్ప ఉపాధ్యక్షులు తంగువిశ్వనాథ్ రెడ్డి,నగర కార్యదర్శి అంజయ్య యాదవ్ సహాయ కార్యదర్శి బాపనపల్లి రాము,పగిడి మారి అధ్యక్షుడు మన్నె నాగార్జున, గొడుగు నారాయణ,జయపురం లక్ష్మీకాంత్,గొడుగు లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో త్రిశక్తి అమ్మవారి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు..

**త్రిశక్తి ఆలయంలో సంతరించుకున్న ఆధ్యాత్మిక శ్రావణ శోభ..**



**మందమర్రి,ఆగస్టు22(సూర్యరేఖ)** శ్రావణమాస చివరి శుక్రవారం సందర్భంగా మందమర్రి పట్టణంలోని అమ్మవారి ఆలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. మండలంలోని బురదగూడెంలో కొలువైన త్రిశక్తి అష్టలక్ష్మి,కామాఖ్య దేవి,మహంకాళి దేవాలయంలో శ్రావణమాసం చివరి శుక్రవారం రోజున ఆలయ పూజారి సతీష్ భవాని నేతృత్వంలో ఆలయంలో కుంకుమ అర్చన,సామూహికంగా వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు భక్తి శ్రద్ధలతో ఆచరించారు. ఆలయ పూజారి సతీష్ భవాని మాట్లాడుతూ...సౌభాగ్య వృద్ధికై,ఆయువు ఆరోగ్యాలు అందరికీ బాగుండాలని పట్టణంలో సామూహికంగా కుంకుమార్చన,వరలక్ష్మి వ్రతాన్ని మహిళలు జరిపించామని తెలిపారు. అలాగే పూజ చేయడం వలన సకల అష్టఐశ్వర్యాలు ఆయురారోగ్యాలు కలిగి ఉంటారని అన్నారు. ఈ మహోత్సవంలో సుమారు వెయ్యి మంది మహిళలు పూజ మహోత్సవంలో పాల్గొన్నారని తెలిపారు. వచ్చిన భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.

# పనుల జాతరలో పశువుల పాక కు భూమి పూజ చేపట్టిన డిప్యూటీ తాహసిల్దార్




**నిజాంపేట,ఆగస్టు22(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా శుక్రవారం ఆయా గ్రామాలలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల జాతర లో భాగంగా కొత్తగా గుర్తించిన పనులకు శంకుస్థాపన మరియు పూర్తి అయిన పనులకు సంబంధించి గ్రామాల స్పెషల్ అధికారుల చేతులమీదుగా పనుల జాతర గ్రామసభ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టువంటి పనుల జాతరలో భాగంగా ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల పాకలు హార్టికల్చర్ ప్లాంటేషన్,పౌల్ట్రీ ఫార్మ్స్,ల పనుల కొరకు అర్హులైన వారు నమోదు చేసుకోవాలన్నారు.అనంతరం గ్రామాలలోని పరిశుద్ధ కార్మికులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామాల ప్రత్యేక అధికారులు డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి, హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్ ఆర్ఐ ప్రీతి,పంచాయతీ కార్యదర్శులు మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్, రాము స్రవంతి నర్సింలు సీనియర్ మేట్ గోపి,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సెక్రటేరియట్ ముట్టడిలో పాల్గొన్న జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్




**ఉప్పల్,ఆగస్టు22 (సూర్యరేఖ)** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల (సేవ్ హైదరాబాద్)గ్రేటర్ హైదరాబాద్ లో కరెంట్ షాక్,తో ఈ మధ్యనే చాలా మంది ప్రాణాలు కోల్పోవడం,వీధీ దీపాల సమస్య,రోడ్లు,విద్యుత్ స్తంభాలు తీగల ద్వారా ప్రమాదకరమైన పరిస్థితి డ్రైనేజీ వ్యవస్థ,మంచినీటి సమస్య ఇతర ప్రభుత్వ అశ్రద్ధకు నిరసనగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు పిలుపుమేరకు సెక్రటేరియట్ ముట్టడి బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ తరలి వెళ్లగా మార్గమధ్యలో పోలీసు అరెస్టు చేశారు.అరెస్ట్ అయిన వారిలో జిల్లా కౌన్సిల్ మెంబర్ చంద్రమౌళి, సీనియర్ నాయకులు రాజిరెడ్డి,గంధ మల్లగోపి, క్రాంతికుమార్ మంజుల వాణి, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరతపై బిజెపి ఆందోళనతో దిగొచ్చిన జిల్లా అధికార యంత్రాంగం




**రామాయంపేట,ఆగస్టు 22(సూర్యరేఖ)** రైతులకు యూరియా కొరత పెరుగుతుండటంపై రామాయంపేటలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా,రాస్తారోకో నిర్వహించారు.గత వారం రోజులుగా సహకార సంఘాల ఎదుట రైతులు పడిగాపులు కాస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మొండిగా ప్రవర్తిస్తూ యూరియా సరఫరాలో విఫలమైందని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగిరాములు విమర్శించారు. తమ పోరాటం ఫలితంగానే శుక్రవారం ప్రగతి ధర్మారం, రాయాలపూర్ సొసైటీలకు ఒక్కొక్క లారీ చొప్పున యూరియా పంపిణీ జరిగిందని తెలిపారు.రైతుల కోసం ఎల్లప్పుడూ పార్టీ తరఫున పోరాటం చేస్తామని,మండలంలోని ప్రతి గ్రామానికి రైతులకు అవసరమైన మేరకు యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రామాయంపేటను దిగ్భంధం చేసి,ప్రభుత్వం రైతులకు యూరియా సరఫరా చేసే వరకు తమ దీక్ష కొనసాగుతుందని హెచ్చరించారు.రైతుల పట్ల ప్రేమ లేని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యవసాయం మీద కనీస అవగాహన లేదని రాగి రాములు తీవ్రస్థాయిలో విమర్శించారు. కేంద్రం సరఫరా చేసిన యూరియాను అధికారులు పొరపాట్లు చేస్తూ,బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో 80 శాతం రైతుల పక్షాన నిలబడి రైతాంగానికి న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు”అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీజేపీ గట్టిగా హెచ్చరించింది.బిజెపి పార్టీ ఎల్లప్పుడు రైతుల పక్షపాతి అని రైతు సమస్యలపై తాము ఎల్లప్పుడూ పోరాటం చేస్తామని తెలిపారు.

## మార్కండేయనగర్ గణేష్ మండపానికి గణపతి కర్ర పూజ..


**గణేష్ నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తాం..**

**మార్కండేయనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు విడెం రమేష్**



**రాజేంద్రనగర్,ఆగస్టు22(సూర్యరేఖ)** ప్రతి ఏటా ఘనంగా నిర్వహించే గణేష్ నవరాత్రి వేడుకలను ఈ సంవత్సరం కూడా మరింత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మార్కండేయనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు విడెం రమేష్,ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు రావుల నవీన్,లు తెలిపారు.మరో నాలుగు రోజుల్లో ప్రారంభం కానున్న నవరాత్రి ఉత్సవాల కార్యక్రమాలకు సంబంధించిన కర్ర పూజను నిర్వాహకులు ఘనంగా చేశారు.ఈ సందర్భంగా విడెం రమేష్ మాట్లాడుతూ... గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు.సభ్యులందరూ సంయుక్తంగా ఉత్సవాలను నిర్వహించుకుంటామని తెలిపారు.తొమ్మిది రోజుల పాటు విశిష్ట పూజలు అందుకోనున్న గణనాధుని భక్తులందరూ దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో గద్దె కృష్ణ సూర్యనారాయణ,సత్యనారాయణ,వర్కాల చందు,గోపాల్,కోట శ్యామ్ కుమార్,యాదగిరి భాస్కర్,మల్లేష్,ఉడుత సురేష్,గంజి ధనుంజయ, గంజి చిన్న,ప్రభాకర్, విజయ్ యాదవ్,చిన్న,శివ, వాసు,కాలరాజు,లాలీప్ యాదవ్ సాయి,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులు తాళలేక వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య..



**నిజాంపేట,ఆగస్టు22 (సూర్యరేఖ)** ఆర్థిక ఇబ్బందులు తాళలేక జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన నిజాంపేట మండలం నందిగామ గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నందిగామ గ్రామానికి చెందిన ఏండపల్లి స్వామి(40)గత రెండు సంవత్సరాల క్రితం 2 లక్షల హౌస్ లోన్ తీసుకుని అట్టి డబ్బులు చెల్లించే విషయంలో భార్యాభర్తలకు మనస్పర్ధలు వచ్చి ఒక సంవత్సరం నుండి భార్య గీత తన పిల్లలతో రామయంపేటలో ఉంటుంది. దీంతో జీవితంపై విరక్తి చెంది గురువారం రాత్రి ఇంట్లో ఫ్యానుకు చీరతో ఉరి వేసుకుని చనిపోయినట్లు మృతుని భార్య గీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేష్ పేర్కొన్నారు.

## రైతాంగ సమస్యల కోసం ఐక్యంగా ఉద్యమించాలి.



**నారాయణపేట,ఆగస్టు22(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా,ఊట్కూర్ మండల కేంద్రంలో ఏఐయుకేఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభల గోడ పత్రికను సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లానాయకులు సలీమ్,ఏఐపీకే ఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుల వై.చెన్నప్ప ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆగస్టు 25,26న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో రెండు రోజులు రాష్ట్ర మహాసభలు జరుగుతాయని,25 వతేదీన రైతుల మహా ప్రదర్శన,బహిరంగ సభ నిర్వహించు కోబోతున్నామని తెలిపారు.ఈ సభకు ముఖ్యఅతిథులు వక్తలుగా రాష్ట్ర అధ్యక్షులు కెచ్చల రంగయ్య,ప్రధాన కార్యదర్శి ప్రభాకర్,ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్,సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, కేజీ రామ్ చందర్, ఎం.కృష్ణ,రాష్ట్ర నాయకులు పాల్గొంటారు. రైతులు,కార్మికులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రైతాంగ సమస్యలపై నిరంతరం రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు నిర్వహిస్తున్న అఖిల భారత ఐక్య రైతు సంఘం ఉద్యమాన్ని తీవ్రతరం చేసేటందుకు రాష్ట్ర మహా సభలు తోడ్పాటునందిస్తాయని,రైతుల ఐక్య ఉద్య మాలతో తమ సమస్యలైనా పంటల కనీసం మద్దతు ధరల గ్యారెంటీ చట్టంకై,రైతు రుణా విముక్తి పంట నష్టపరిహారాలకై,అధిక ధరలకు వ్యతిరేకంగా నీటిపారుదల ప్రాజెక్టులు రైల్వేలు,జాతీయరోడ్లు భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.విశాల రైతాంగ ఉద్యమాలు ఏర్పాటు ఎంతో అవసరమని దీనికి రైతాంగం ఐక్యంగ ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్,చిన్న బాలు,కనక రాయుడు,కృష్ణయ్య,లు పాల్గొన్నారు.

# పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి...





జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట,ఆగస్టు22(సూర్యరేఖ)** పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.శుక్రవారం ఊట్కూరు మండలం పెద్ద జట్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాల పక్కనే ఒక చిన్న రేకుల షెడ్ లో మధ్యాహ్న భోజనానికి వంట వండుతుండటం చూసి,అసహనం వ్యక్తం చేశారు.వంటగది అపరిశుభ్రంగా ఉండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.పాఠశాలలో దాదాపు 300 మంది విద్యార్థులు ఉన్నారని,వారికి ఇంత చిన్న షెడ్డులో అపరిశుభ్రత మధ్య వంట వండటం ఏమిటని పాఠశాల హెచ్ ఎంను నిలదీశారు.వెంటనే వంట గది తో పాటు పాఠశాల ఆవరణను శుభ్రం చేయించాలని సూచించారు.మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని,తెలుసుకున్న కలెక్టర్ ఏజెన్సీ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజూ తప్పని సరిగ మోను ప్రకారమే మధ్యాహ్న భోజనం వండి విద్యార్థులకు అందించాలన్నారు. అయితే పాఠశాల ముందు భాగం,వంటగది స్థలం ప్రైవేటు వ్యక్తులకు చెందినదని,వివాదంలో ఉందని హెచ్ ఎం కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా,అక్కడే ఉన్న గ్రామ పెద్ద ఒకరు ఆ స్థలాన్ని సదరు స్థలయజమాని పాఠశాలకు ఇచ్చేందుకు అనుకూలంగా ఉన్నారని కలెక్టర్ కు తెలపడంతో ఆ సర్వే నంబర్ వివరాలను ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పాఠశాలలోని ఏడో తరగతి గదిలోకి వెళ్లిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉంటుందని అడిగి తెలుసుకున్నారు. భోజనానికి ముందు అందరూ చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు. వర్షాకాల సీజన్ కావడంతో అంటువ్యాధులు జ్వరాలు వచ్చే అవకాశం ఉందని,వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. తర్వాత పదోతరగతి గదిలోకి వెళ్ళి విద్యార్థులతో మాట్లాడుతూ.. ఎఫ్ ఏ-1 పరీక్ష ఎలా రాశారని,ఏ సబ్జెక్ట్ హార్డ్ గ ఉందని విద్యార్థులను అడిగారు. ఎక్కువ శాతం విద్యార్థులు ఇంగ్లీష్ సబ్జెక్ట్ హార్డ్ గా ఉందని తెలపడంతో స్పందించిన కలెక్టర్ ఇప్పటి నుంచి ఇంగ్లీష్ క్లాస్ లో మెరుగైన బోధన జరిగేలా చర్యలు తీసుకోవాలని హెచ్ ఎంను ఆదేశించారు. గతేడాది పదో తరగతి ఫలితాలు పాఠశాలలో మొదటి ర్యాంకు ఎవరికి వచ్చిందని కలెక్టర్ ప్రశ్నించగా.. 560 మార్కులతో శిరీషా అనే అమ్మాయి పాఠశాల ఫస్ట్ గానే కాకుండా మండల టాపర్ గా,జిల్లాస్థాయిలో రెండో స్థానంలో నిలిచిందని ఉపాధ్యాయులు తెలిపారు.శిరీషామాదిరిగానే ఈ సారి పదో తరగతి పరీక్షల కోసం అందరూ కష్టపడి చదవాలని,పండగలు ఉన్నాయని ఎక్కువ రోజులు పాఠశాలకు సెలవు పెట్ట వద్దని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. వచ్చే నెల నుంచి పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తారని ఆ తరగతులకు అందరూ తప్పక హాజరు కావాలన్నారు.గతేడాది సాధించిన వంద శాతం ఫలితాలను ఈ సారి కూడా సాధించాలని కలెక్టర్ సూచించారు.



## గణేష్ మార్గ్,ను పరిశీలించిన అధికారుల బృందం..



**నారాయణపేట,ఆగస్టు 22(సూర్యరేఖ)** రాబోయే గణేష్ ఉత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే కొండారెడ్డిపల్లి చెరువు గణేష్ మార్గ్,ను పరిశీలించి ముందస్తు తీసుకోవాల్సిన చర్యల గురించి ఆర్.డి.ఓ.రామ్ చందర్,డి.ఎస్.పి లింగయ్య,లు అధికారుల కుపలు సూచనలు ఇవ్వడం జరిగింది. కొండరెడ్డిపల్లి చెరువు నుండి జిల్లా కేంద్రంలోని గణేష్ మార్గ్,ను మెయిన్ చౌక్ నుండి సరబ్ బజార్,గుడ్,లక్ కమాన్,హజారి హెూటల్,మాసుమ లీదర్గా,అంబా భవాని టెంపుల్, చౌడేశ్వరి టెంపుల్,కాలమ్మగుడి,ఊట్కూర్ మజీద్ మెయిన్ రోడ్,ఓల్డ్ బస్టాండ్ తదితర మార్గంలో అధికారుల బృందం పరిశీలించి రోడ్డుపై గుంతలు ఉన్నచోట మరమ్మత్తులు చేయాలని రోడ్డుపైన విద్యుత్ వైర్లు,కేబుల్ వైర్లను తొలగించాలని,రోడ్డుకు అడ్డంగా ఉండే చెట్లను కొమ్మలను తొలగించాలని అధికారులకు ఆర్డిఓ రామచందర్ డి.ఎస్.పి లింగయ్య,లు తెలిపారు.కొండరెడ్డిపల్లి చెరువువద్ద నిమజ్జనం సమయంలో రెండు క్రేన్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. వినాయక నిమజ్జనం మార్గంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని డి.ఎస్.పి పోలీసులకు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండ మంచినీటి సదుపాయం కల్పించాలని,గణేష్ శోభయాత్రలో పాల్గొనే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండ అన్నిఏర్పాట్లు చేయాలని సంబంధిత విభాగాల అధికారులకు ఆదేశించారు అలాగే శాంతి భద్రత పరిరక్షణ కోసం పోలీస్ విభాగం ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు డి.ఎస్.పి తెలిపారు.గణేష్ నిమజ్జనం శాంతియుత భద్రత వాతావరణంలో పూర్తి చేయడమే తమ లక్ష్యమని జిల్లా అధికారులు స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో నారాయణ పేట సీఐ శివశంకర్,ఎస్ఐ వెంకటేశ్వర్లు,ఇరిగేషన్, విద్యుత్, మున్సిపల్ ఫిషరీస్, తదితర అధికారుల బృందం పాల్గొన్నారు.

## మణికొండ మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి..

దిసిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు





**మణికొండ,ఆగస్టు22 (సూర్యరేఖ)** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో సమస్యలపై దిసిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు అన్నారు. గతవారం తీవ్రంగా వర్షాలు కురిశాయన్నారు.అందుకు తగ్గట్టు డ్రైనేజ్ నీటి సమస్య తీవ్రమైందన్నారు.దీంతో స్థానికులు నానా ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కోవడం కూడా సర్వసాధారణ విషయమైందన్నారు. స్థానికంగా ప్రఖ్యాతిగాంచిన శివాలయం ప్రహరీగోడ పటిష్టమైన స్థాయిలో లేకపోవడం వలన అది కాస్తా కూలడం పరిణామంగా 4 ఇండ్లు నేలమట్టం కావడం,అట్టి కుటుంబీకులు కట్టు బట్టలతో బయట పడడం వారికి ప్రభుత్వ పరంగా ఏమైనా సహాయ సహకారాలు అందావా లేవా అని ప్రశ్నించారు. ప్రహరీగోడ కూలడంపై ఆలయ నిర్వాహకులు చేపట్టిన చర్యలు ఏంటో అని,సంబంధిత ఎండోమెంట్ అధికారులు తెలుసుకున్నారా అని మండిపడ్డారు. నిమ్మకునీరెత్తిన్నట్టు విధానాన్ని పాటించారా,ఈ మేరకు ఉన్నత స్థాయి అధికారులు చేపట్టిన చర్యలు ఏంటో వివరముగా ప్రజలకు తెలుపాలని,ఈ విషయమై ఆలయ నిర్వాహకులకు మున్సిపల్ అధికారులు ఏమైనా నోటీసులు జారీచేశారా అని ప్రశ్నించారు.చిత్రపురి కాలనీ కైరోస్ స్కూలు ప్రక్కన గల పెద్ద గోడ కూలడం,అందుకు అధికారుల ప్రతి స్పందన ఏంటో చెప్పాలన్నారు. సంబంధిత కమిటీ వారికి మున్సిపల్ అధికారులు ఏమైనా నోటీసులు జారీచేశారని తెలిపారు.ఇకపోతే ఆ ప్రక్కనే ప్రధాన రోడ్డు వారగా ఉన్న పెద్ద గోడ కూడా ఒక వైపుకు ఒరిగి ఉండి పటిష్టంగా లేనందు వలన ఎప్పుడైనా కూలవచ్చని స్థానికులు భయాందోళనలకు గురవుతూ తెలియజేశారు.అందుకు గాను తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని,లేని ఎడల అనుకోని ప్రమాదం జరగవచ్చని స్థానికులు వాపోతూ ప్రజా సంక్షేమ కోరి అధికారులు స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని తదితర అన్ని విషయాలు సవివరముగా ప్రజలకు తెలియపరచాలని అన్నారు.సంబంధిత విషయాలపై చట్ట పరిధి ప్రకారం వివరాలు సేకరించే నిమిత్తం దరఖాస్తు కూడా దాఖలు చేయడం జరిగిందని తెలిపారు.

# రైతుల బాధలు కనిపించడం లేదా.?





### రైతులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం..
### గత ప్రభుత్వ హాయంలో ఎప్పుడు యూరియా కొరత లేదు..
### మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి



**రామాయంపేట,ఆగస్టు22(సూర్యరేఖ)** యూరియా కోసం అనేక కష్టాలు పడుతున్న రైతుల కష్టాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి కనిపించడం లేదా అని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి ప్రశ్నించారు.ఈ సందర్భంగా శుక్రవారం రామయంపేట పట్టణంలోని యూరియా అమ్మకాల కేంద్రాలు,గోదాముల వద్ద ఆమె పర్యటించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రైతులు గత ప్రభుత్వంలో10 ఏళ్లలో ఎన్నడు కూడా యూరియా కోసం కానీ ఇతర సమస్యలపై రోడెక్కిన దాఖలాలు లేవని స్పష్టం చేశారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుసటి నుండి రైతులకు ప్రజలకు అనేక కష్టాలు దాపురించాయని,దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థత పాలన కారణం అని విమర్శించారు.యూరియా కొరత విషయంలో కాంగ్రెస్ పార్టీ మంత్రులు కొందరు బిజెపిపై మరికొందరు బీఆర్ఎస్ నాయకులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని అనవసరంగా ఆరోపిస్తున్నారని అన్నారు.రామాయంపేట పట్టణంలో రైతు సేవా కేంద్రానికి వచ్చిన యూరియా రైతులకు అందజేయకుండా తమ ప్రైవేటు గోదాములలో నిలువ చేసి అధిక రేట్లతో పాటు నచ్చిన వారికి ఇవ్వడం జరుగుతుందని ఆమె ఆరోపించారు.ఈ విషయంలో సంబంధిత అధికారులు విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్,బాధ చంద్రం,ఎస్.కె అహ్మద్ నీల రాజు,ఉమా మహేష్ అస్నుద్దిన్ కన్నాపురం కృష్ణ గౌడ్,ఐరిని బాలు గౌడ్,వగ్గు శ్రీకాంత్,ఉద్ది స్వామి,చింతల రాములు,తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కట్టంగూరులో ఆఫ్-గ్రిడ్ సోలార్ సిస్టం ప్రారంభం..

సీజీఎంలు రైతులకు అన్ని రకాల సౌకర్యాలను అందిస్తూ వ్యవసాయ అభివృద్ధికి తోడ్పాటు..

కృషి వికాస్ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిరుద్యోగ యువతకు మేలుచేస్తుంది..

సోలార్ పవర్ సిస్టం ద్వారా ఇవి వాహనాలకు మేలు కలుగుతుంది..

తెలంగాణ నాబార్డ్ సీజీఎం బి.ఉదయ్ భాస్కర్





**నల్గొండ జిల్లా,ఆగస్టు22(సూర్యరేఖ)** కట్టంగూరు ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ (ఎఫ్పిఓ) తరపున అయిటిపాములలో నిర్వహిస్తున్న ఇవి ఛార్జింగ్ స్టేషన్,ఆఫ్-గ్రిడ్ సోలార్ సిస్టం,లను శుక్రవారం తెలంగాణ నాబార్డ్ సీజీఎం బి.ఉదయ్ భాస్కర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన, ఎఫ్పిఓలో జరుగుతున్న అన్ని రకాల కార్యకలాపాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా సీజీఎం మాట్లాడుతూ...మన రాష్ట్రవ్యాప్తంగా సీజీఎంలు రైతులకు అన్ని రకాల సౌకర్యాలను అందిస్తూ వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడుతున్నాయి.కట్టంగూరు ఎఫ్పిఓ ఆధ్వర్యంలో త్వరలో ప్రారంభించబోయే కృషి వికాస్ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిరుద్యోగ యువతకు మేలుచేస్తుంది.సోలార్ పవర్ సిస్టం ద్వారా ఇవి వాహనాలకు పెద్దఎత్తున మేలు కలుగుతుంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాణదార ఫౌండేషన్ ప్రతినిధులు కూడా పాల్గొని,రైతులకు డైరెక్ట్ సీడ్ రైస్ (డి.ఎస్.ఆర్)పద్ధతిపై సూచనలు అందించారు. వారు రాబోయే రబీ సీజన్లో 100 ఎకరాల వరి సాగు కోసం అవసరమైన మిషన్లను ఉచితంగా సేవలు అందజేస్తామని తెలిపారు. ఆరుతడి పంటలతో సాంప్రదాయ సాగుతో పోలిస్తే 3-5 క్వింటాళ్ల వరకు అదనపు దిగుబడి వచ్చే అవకాశం ఉందని వివరించారు.ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎం వినయ్ కుమార్ నాబార్డ్ సభ్యులు కట్టంగూరు ఎఫ్పిఓ చైర్మన్ సైదమ్మ డైరెక్టర్స్,అడ్వైజర్ నంద్యాల నరసింహారెడ్డి ఐఆర్డీఎస్ రమేష్,సీఈఓ రమేష్, స్వచ్ఛశక్తి సుధాకర్ కోనం ఫౌండేషన్ నరేష్ స్టాఫ్, స్థానిక రైతులు,తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులుచేసేందుకే పనుల జాతర





పనుల జాతర -2025 కార్యక్రమాన్ని ధన్వాడలో అట్టహాసంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట,ఆగస్టు22(సూర్యరేఖ)** వివిధ రకాల అభివృద్ధి పనుల కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ పనుల జాతరకార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. శుక్రవారం ధన్వాడ మండల కేంద్రంలో పనుల జాతర కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ముందుగా ధన్వాడ గ్రామపంచాయతీ కార్యాలయానికి సమీపంలో రూ. 12 లక్షలతో చేపట్టే అంగన్ వాడీ భవన నిర్మాణానికి కలెక్టర్ సిక్తాపట్నాయక్,మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ వెంకట్రామరెడ్డి,డీఆర్ డీఏ మొగులప్ప,జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డితో కలిసి భూమి పూజ చేశారు.అలాగే ధన్వాడ ప్రధాన రహదారికి పక్కన గల ప్రభుత్వ స్థలంలో రూ. 3 లక్షల నిధులతో నిర్మించే సామూహిక మరుగుదొడ్ల నిర్మాణానికి సైతం భూమి పూజ చేశారు. అనంతరం నారాయణపేట మండలంలోని లింగంపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో 12లక్షలతో అంగన్ వాడీ భవన నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకం (ఎంజి నరేగ్స్,స్వచ్ఛ భారత్ మిషన్,పీ.ఆర్)కు సంబంధించిన రూ.17.51కోట్ల నిధులతో జిల్లాలో 2190 చేపట్టడం జరుగుతుందన్నారు. అభివృద్ధి పనులలో భాగంగా రైతులకు క్యాటిల్ షెడ్ నిర్మాణాలు ఇంకుడు గుంతలనిర్మాణం,నీటి సంరక్షణ కార్యక్రమాలు వ్యక్తిగత పనుల కింద పౌల్ట్రీ షెడ్లు,నాడెపు కంపోస్ట్ పిట్లు,అజోల్ల పెంపకం,ల్యాండ్ డెవలప్మెంట్,హార్టికల్చర్ ప్లాంటేషన్,టాయిలెట్ నిర్మాణాలు మొదలైన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.వాటిని గ్రామ ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కాగా లింగంపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల ఒకే ఒక్క ఉపాధ్యాయురాలితో కొనసాగుతోందని స్వయంగా సదరు ఉపాధ్యాయురాలే జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. స్పందించిన కలెక్టర్ డీఈఓతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్య క్రమంలో తహసిల్దార్ సింధూజ,ఎంపిడిఓలు వెంకటేశ్వర్ రెడ్డి సుదర్శన్,ఎంపిఓ,ఏపిఓ,స్థానిక ప్రజాప్రతి నిధులు సంబంధిత అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ..

**బెల్లంపల్లి,ఆగస్టు22(సూర్యరేఖ)** బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో గల బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయం పక్కన ఉన్న కరిశల గట్టం గ్రామంలో గల ఎంపిపిఎస్ పాఠశాలలో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు,పెన్నులు,పెన్సిల్స్,బ్యాగ్,లు పంపిణీ చేశారు.సిరి ఫౌండేషన్ ఫౌండర్ కుశనపల్లి మనోహర్ మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు తమ వంతు సహాయం అందించాలనే ఉద్దేశంతో పుస్తకాలు పెన్నులు, పెన్సిల్స్ బ్యాగ్,లు పంపిణీ చేశామని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ముఖ్యంగా సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు.



## అనుమతి లేకుండా ర్యాలీలు,ధర్నాలు,నిరసనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు..

జిల్లా ఎస్పీ డి.శ్రీనివాసరావు



**మెదక్,ఆగస్టు 22(సూర్యరేఖ)** మెదక్ జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉన్నందున్న పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా కులాలకు,మతాలకు వర్గాలకు వ్యతిరేకంగా ధర్నాలు,రాస్తా రోకోలు నిరసనలు, ర్యాలిలు సభలు సమావేశాలు ఇతర కార్యక్రమలు చేపడితే నాన్-బేలబుల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ డి.శ్రీనివాస రావు హెచ్చరించారు. జిల్లా పోలీసు కార్యలయంలో జిల్లా ఎస్పీ డి.శ్రీనివాస రావు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...మెదక్ జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు దుష్ప్రచారం మరియు ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. సోషల్ మీడియా వేదికగా రాజకీయంగాను కుల,మత,ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు.సామాజిక మాధ్యమాలు అయిన ఇంస్టాగ్రామ్ వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా,ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు,ఫోటోలు పోస్టులు చేసిన వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.


## శుభాకాంక్షలు తెలిపిన పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పడమటి శ్రీధర్ రెడ్డి



**రాజేంద్రనగర్,ఆగస్టు22(సూర్యరేఖ)** శివరాంపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయునిగా భూక్యనాయక్ నియమితులయ్యారు.శివరాంపల్లి ప్రధానోపాధ్యాయులుగా ఆయన శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.గత నెలలో రిటైర్మెంట్ అయిన కిషన్ నాయక్ స్థానంలో శివరాంపల్లి ఉన్నత పాఠశాలకు భూక్య శ్రీనునాయక్ ప్రధానోపాధ్యాయులుగా ప్రమోషన్ పై సూర్యాపేట జిల్లా కోదాడ నుంచి వచ్చారు.ఈ సందర్భంగా ఆయన భాద్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పడమటి శ్రీధర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

## డాక్టర్ వేము వందనంను వరించిన సినారె జీవన సాఫల్య పురస్కారం-2025




**రాజేంద్రనగర్,ఆగస్టు22 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ, ఇందిరాఆర్ట్ ఫౌండేషన్ సంయుక్తంగా అలైడ్ ఆర్టిస్ట్ ఆడిటోరియం హిమాయత్ నగర్ లో నిర్వహించిన మహనీయులు సినారే,దాశరథిల జీవన సాఫల్య పురస్కార వేడుకలో మైలార్ దేవులపల్లి డివిజన్ భవానీకాలనీకి చెందిన కవి,రచయిత నటుడు డాక్టర్ వేము వందనం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయనను ప్రతిష్టాత్మక సినారె జీవన సాఫల్య పురస్కారం-2025 అందుకున్నారు.ఈ పురస్కారం ఇందిరాఆర్ట్ ఫౌండేషన్ అధ్యక్షురా లు డాక్టర్ ఎన్.ఇందిరా ఉపాధ్యక్షుడు డాక్టర్ ఆలూరి విల్సన్ తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సలహాదారు దరువు అంజయ్య,కవి సమ్మేళనం నిర్వాహకులు డాక్టర్ రామకృష్ణ చంద్ర మౌళి గోవిందరాజు భాషా ద్వారా అందుకున్నారు.ఇది గత 45 సంవత్సరాలలో అందుకున్న 100 వ పురస్కారంగా అభివర్ణించారు. ఇందిరా ఆర్ట్ ఫౌండేషన్ నిర్వాహకులకు చేయూ త నిచ్చిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు.

# రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో గణేష్ ఉత్సవ సమితి సభ్యులతో సమావేశమైన కలెక్టర్ నారాయణరెడ్డి





**రాజేంద్రనగర్,ఆగస్టు22(సూర్యరేఖ)** గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా,ఘనంగా జరుపుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అధ్యక్షతన భాగ్యనగర్ గణేష్ సమితి వివిధ శాఖలతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి శశిధర్,గోవింద్ రాటి,ఆలయ భాస్కర్, వైకుంఠం,రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ వై.శ్రీధర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాబోయే వినాయక చవితి సంబంధించి పల్లె చెరువు పత్తికొండలో సమస్యలను పరిష్కరించి వేడుకలకు సిద్ధం చేయాలని కోరారు.అభివృద్ధి కొరకు అన్ని శాఖలతో కోఆర్డినేట్ చేసి గత సంవత్సరం కంటే ఇంకా మెరుగైన దిశగా పనిచేయాలని కోరారు.

# మహమ్మద్ ఇలియాజ్ జన్మదిన సందర్భంగా

**తలసేమియా చిన్నారుల రక్తదాన శిబిరం విజయవంతం**

**కామారెడ్డి,ఆగస్టు22(సూర్య రేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ తనయుడు మహమ్మద్ ఇలియాజ్ జన్మదిన సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం అయిందని నిర్వాహకులు డాక్టర్ బాలు,గంప ప్రసాద్ లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ.. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను హెల్మెట్ ను అందజేయడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారని తన కుమారుని జన్మదినం సందర్భంగా రక్త దానానికి ముందుకు వచ్చిన వారందరూ ప్రాణదాతలే అని అన్నారు. జన్మదినం సందర్భంగా వివిధ మండలాల నుంచి వచ్చిన కార్యకర్తలు కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ రక్తదాన శిబిరంలో 105 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది.రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన మహమ్మద్ ఇలియాజ్ కు తలసేమియా సికిల్ సెల్ సొసైటీ పురస్కారాన్ని డాక్టర్ బాలు జలీల్,గంప ప్రసాద్ లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి,కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పండ్ల రాజు,మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగరావు,వివిధ మండలాల అధ్యక్షులు భీమ్ రెడ్డి,సుతారి రమేష్,అనంత రెడ్డి,యాదవ రెడ్డి,గూడెం శ్రీనివాస్ రెడ్డి,రమేష్ గౌడ్,పిప లక్కపత్తిని గంగాధర్,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్ ఐరనీ సందీప్,మార్కెట్ కమిటీ చైర్మన్లు పాత రాజు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్,అన్ని మండల నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,వివిధ డిగ్రీ కళాశాల విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు




# భూ నిర్వాసితులకు ఎకరంకు రూ.35 లక్షలు తగ్గకుండా ఇవ్వాలి





**-సి పి ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు.**

**నారాయణపేట,ఆగస్టు22(సూర్య రేఖ):**మక్తల్ – నారాయణపేట– కోడంగల్ ఎత్తి పోతల పథకంలో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు ఎకరంకు రూ.35 లక్షలు తగ్గకుండా పరిహారం ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా శుక్రవారం నారాయణపేట మండల పరిధిలోని పేరపల్ల గ్రామంలో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులతో మాట్లాడారు.రిజర్వాయర్లో మునుగుతున్న పంట పొలాలను పరిశీలన చేశారు.ప్రజా పాలన, ప్రజా సంక్షేమ కోసం పనిచేస్తున్న అంటున్నా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన సొంత నియోజకవర్గంలో భూ నిర్వాసితులకు అతి తక్కువ పరిహారం ఇస్తూ అన్యాయం చేయొద్దని హితవు పలికారు.2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేయాలని బలవంతపు సేకరణ చేయొద్దని భూ నిర్వాసితుల సమ్మతి మేరకే భూములను సేకరించాలని కోరారు.గత నెల రోజులుగా భూ నిర్వాసితులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నేటికీ స్పష్టంగా పరిహారాన్ని ప్రకటించకపోవడం ఏమిటని ప్రశ్నించారు.సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.సాగర్,రాష్ట్ర నాయకులు ఆర్ వెంకట్ రాములు మాట్లాడారు. బహిరంగ మార్కెట్ ధరను గొనంగ పరిహారం అందించాలని అప్పుడే భూనిర్వాసితులు న్యాయం జరుగుతుందని అన్నారు.భూ నిర్వాసితుల పక్షాన సిపిఎం పార్టీ చిత్తశుద్ధితో పనీ చేస్తుందని,ప్రభుత్వంపై పట్టుదలతో పోరాటం చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భూ నిర్వాసి తుల సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట్రామరెడ్డి,అధ్యక్షులు మచ్చేందర్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్,సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్,రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్,సిఐటియు జిల్లా నాయకులు ఆంజనేయులు గోవిందరాజు జోషి,భూ నిర్వాసితుల సంఘం నాయకులు సింగారం హనుమంతు,అంజి,అంజప్ప తదితరులు పాల్గొన్నారు.

## లారీని ఓవర్టేక్ చేయబోయి అదుపుతప్పిన బైక్..చక్రాల కిందపడి యువకుడు దుర్మరణం..

**అతి వేగం ఓ యువకుడు ప్రాణాలను బలి తీసుకుంది..**



**రాజేంద్రనగర్,ఆగస్టు22 (సూర్యరేఖ)** లారీని ఓవర్టేక్ చేయబోయి చక్రాల కిందపడి యువకుడు మృతి చెందిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.రాజేంద్రనగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...శాస్త్రిపురానికి చెందిన అర్బాజ్ (22)శుక్రవారం శంషాబాద్ నుండి ఆరాంఘర్ వైపు వెళుతుండగా ఏజీ కాలేజ్ సమీపంలో లారీని ఓవర్టేక్ చేయబోయి బైక్ పైవెళ్తున్న యువకుడు.. అదుపు తప్పి అర్బాజ్ లారీ టైర్ కింద పడిపో యారు.దీంతో అర్బాజ్ తలకు తీవ్రమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృత్యువాతపడ్డారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లావ్యాప్తంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు.



**కామారెడ్డి,ఆగస్టు22(సూర్య రేఖ):** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అఖిలభారత చిరంజీవి యువత రాష్ట్ర కార్యదర్శి బింగి మోహన్, జనసేన నాయకుడు గుండా సంతోష్ పాల్గొన్నారు.నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.రక్తదాన శిబిరంలో అభిమానులు పాల్గొని రక్తదానం చేశారు.బోధన్ పట్టణంలో రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో అభిమానులు రక్తదానం చేసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు.బాన్సువాడ నియోజకవర్గంలో చిరంజీవి ప్రజాసేవ సమితి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.ఎల్లారెడ్డిలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.అఖిల భారత చిరంజీవి యువత రాష్ట్ర కార్యదర్శి బింగి మోహన్ మాట్లాడుతూ...మెగాస్టార్ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన పిలుపు మేరకు ఆపదలో ఉన్నరోగులకు రక్తదానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకుంటున్నామని తెలిపారు.జనసేన నాయకుడు గుండా సంతోష్ మాట్లాడుతూ..చిరంజీవి స్ఫూర్తితో సమాజ సేవ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామ్ చరణ్ యువత అధ్యక్షులు నవీన్,పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నక్క మల్లేశం, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు:




**కామారెడ్డి,ఆగస్టు22(సూర్య రేఖ):**కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట మండలం మెంగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ నాయకులు ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మదన్ మోహన్ నాయకత్వంలో గత 30 ఏళ్లుగా చూడని అభివృద్ధి ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కేవలం 20 నెలల్లోనే సాధ్యమైందన్నారు.అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న నియోజకవర్గంలో మేము కూడా భాగస్వాములు కావాలని, ప్రజల సేవలో మదన్ మోహన్ తో కలిసి పనిచేయాలని అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నాము”అని తెలిపారు.



### చిరు-

## బాబీ మరో సినిమా..

# అఫీషియల్ పోస్టర్ రిలీజ్

'భోళా శంకర్' వచ్చి రెండేళ్లు దాటిపోయింది. ఆ సినిమా ఫలితం వల్ల ఆలోచనలో పడిపోయిన చిరంజీవి రూట్ మార్చారు. 'విశ్వంభర' మొదలుపెట్టారు. అయితే ఇది భారీ బడ్జెట్ చిత్రం కావడంతో లేట్ అవుతూ వస్తోంది. మరోవైపు అనిల్ రావిపూడి దర్శకత్వంలోనూ ఓ చిత్రం చేస్తున్నారు. దీనికి 'మన శంకర వరప్రసాద్ గారు' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. అలానే శ్రీకాంత్ ఓదెలతోనూ ఓ మూవీ కమిట్ అయ్యారు. ఇప్పుడు మరో ప్రాజెక్ట్ కన్ఫర్మ్ చేశారు. ఈ మేరకు అధికారిక ప్రకటన వచ్చింది. రెండో ఇన్నింగ్స్‌లో చిరు సినిమాలు చేస్తున్నారు గానీ సరైన ఫలితాలు రావట్లేదు. ఈ క్రమంలోనే వచ్చి మంచి కమర్షియల్ హిట్ అయిన సినిమా 'వాల్తేరు వీరయ్య'. ఈ చిత్రానికి బాబీ దర్శకుడు. ఇప్పుడు మరోసారి చిరుని డైరెక్ట్ చేసే ఛాన్స్ బాబీ అందుకున్నాడు. యష్ 'టాక్సిక్', దళపతి విజయ్ 'జననాయగన్' చిత్రాల్ని నిర్మిస్తున్న కెవిఎన్ ప్రొడక్షన్.. చిరు-బాబీ కొత్త చిత్రాన్ని తెరకెక్కిస్తోంది. 'మెగా 158' పేరుని ఈ ప్రాజెక్టుకి వర్కింగ్ టైటిల్‌గా నిర్ణయించారు. నెత్తురు-గొడ్డలిని పోస్టర్‌లో చూపించారు. చూస్తుంటే ఇది యాక్షన్ మూవీలా అనిపిస్తుంది. మరి షూటింగ్ ఎప్పుడు మొదలుపెడతారు. హీరోయిన్, సంగీత దర్శకుడు ఎవరనేది త్వరలో వెల్లడిస్తారేమో?

# విద్యాబాలన్‌పై అలాంటి ముద్ర.. అదెంతవరకు న్యాయం?



"సినిమా అంటే ఒక సెలబ్రేషన్. కమర్షియాలిటీ కూడా. అయితే ఈ తరహా చిత్రాలతో పాటు ఒక్కొక్కసారి మనల్ని ఆలోచింపజేసే 'పరదా'లాంటి చిత్రాలు కూడా రావాలి. 'పరదా' చాలా కొత్త కథ. నిజాయితీగా చెప్పే ప్రయత్నం చేశాం. ప్రేక్షకులు మా సినిమాను ఆదరిస్తారనే నమ్మకం ఉంది. ఫ్యామిలీస్‌తో కలిసి చూడాల్సిన సినిమా ఇది" అని హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ అన్నారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా, సంగీత, దర్శన, రాజేంద్రప్రసాద్, రాగ్ మయూర్ ఇతర కీలక పాత్రల్లో నటించిన చిత్రం 'పరదా'. 'ది ఫ్యామిలీ మ్యాన్' సిరీస్ మేకర్స్ రాజ్ అండ్ డీకే సపోర్ట్‌తో 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వంలో శ్రీనివాసులు పీవీ, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకాడ నిర్మించిన ఈ చిత్రం నేడు (శుక్రవారం) విడుదలవుతోంది. ఈ సందర్భంగా గురువారం విలేకరుల సమావేశంలో అనుపమా పరమేశ్వరన్ చెప్పిన సంగతులు.

### కనెక్ట్ అయ్యా..

'పరదా'లాంటి కథలు తెలుగులోనే కాదు... భారతీయ సినిమాలోనూ చాలా అరుదు. ఈ తరహా ఫ్రెష్ కాన్సెప్ట్‌తో కూడిన కథ నా దగ్గరకు రాలేదు. అందుకే దర్శకుడు ప్రవీణ్ కథ చెప్పినప్పుడు ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యాను. ఒక అమ్మాయి మాత్రమే దాన్ని అర్థం చేసుకోగలదు. 'పరదా' ఒక బోల్డ్ అటెంప్ట్. ఈ సినిమా చూస్తున్నప్పుడు ఎవరైనా ఒక్క సెకండ్ ఆలోచించగలిగినా అది సక్సెస్‌గా భావిస్తాను.

# పరువాలతో కైపెక్కిస్తున్న ప్రియాంక జవాల్కర్



# 'వార్ 2' చూడలేదు.. 'కూలీ'కి వెళ్దామంటే ఓకే చెప్పాను



నారా రోహిత్ హీరోగా నటించిన 'సుందరకాండ' చిత్రం ఆగస్టు 27న రిలీజ్ కానుంది. ఈ క్రమంలో తన మూవీ ప్రమోషన్స్ కోసం ఆయన పలు ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. కూలీ, వార్2 సినిమాలు చూశారా..? ఎలా ఉన్నాయంటూ ఆయన్ను ప్రశ్నించారు. ఈ సందర్భంలో రోహిత్ చేసిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఎన్టీఆర్ సినిమా విడుదలైతే తప్పకుండా తన కుటుంబ సభ్యులతో పాటు టీడీపీ అభిమానులు చూస్తారు. అయితే, కొంత కాలంగా తారక్‌ను నందమూరి, నారా ఫ్యామిలీలు దూరంగానే ఉంచుతూ వస్తున్నాయి. వార్ 2 మూవీ విడుదల సమయంలో తారక్‌పై టీడీపీ ఎమ్మెల్యేనే భూతులతో విరుచుకుపడ్డాడు. అయితే, తాజాగా ఒక ఇంటర్వ్యూలో వార్2 సినిమా చూశారా అని 'నారా రోహిత్'ని ప్రశ్నించారు. అందుకు ఆయన ఇలా సమాధానం ఇచ్చారు. 'వార్ 2 సినిమా చూడలేదు. మా గ్యాంగ్ అంతా కూలీ సినిమా చూద్దాం అన్నారు. అప్పుడు నేనూ కూడా 'కూలీ' కోసమే వెళ్లాను. సినిమా అక్కడక్కడ నచ్చింది. ఓవరాల్‌గా పర్వాలేదు. వార్2 చూడలేదు. కానీ, సమయం దొరికితే తప్పకుండా చూస్తాను.' అని అన్నారు. అయితే, ఇక్కడ నారా రోహిత్‌ను నెటిజన్లు తప్పుబడుతున్నారు. మొదట కుటుంబ సభ్యుల సినిమాకు ప్రాధాన్యత ఇవ్వాలి కదా అంటూ ప్రశ్నిస్తున్నారు. తారక్‌తో తనకు మంచి స్నేహం ఉందని నారా రోహిత్ అన్నారు. ఎక్కడైనా తాము ఎదురైతే మంచిగానే మాట్లాడాతుమాన్నారు. కానీ, పెద్దగా ఫోన్స్‌లలో మాట్లాడుకోవడం వంటివి మాత్రం లేవన్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,